


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 235 | కర్నూలు | గురువారం సెప్టెంబర్ 25 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi






**ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు**
**ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్**
**పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు**
**ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ అంటూ కితాబు**



విజయవాడ,సెప్టెంబర్24(శ్రీచక్ర) తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధా కృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ లాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ-.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్' అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు. మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు.ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు.

# ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై దృష్టి

**మత్స్యకారులు,అధికారులు,నేతలతో కమిటీ**
**అసెంబ్లీ కారణంగా ఇప్పుడే రాలేపోతున్నా**
**డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి**



అమరావతి,సెప్టెంబర్ 24(శ్రీచక్ర) : ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికిగాను ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, నాయకులతో కమిటీ ఏర్పాటు- చేస్తామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని అన్నారు. మత్స్యకార కుటుంబాల కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ... నేరుగా అక్కడికి రాలేకపోతున్నానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కారం అన్వేషించాలని ఆదేశించానని పవన్ తెలిపారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు- ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటు-న్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేక పోతున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసంసోమవారంనుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తు న్నాను.ప్రతిసమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషిం చాలని ఆదేశించాను. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించాం. సమస్యల పరిష్కారంతోపాటు- జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ- దృష్టిపెడుతుంది. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుంది. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ- సిద్ధం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు.ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని పవన్ తెలిపారు. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బతిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపుఅంశాలపైఅధికారులతో చర్చించానని.. ఈ మేరకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించానని పేర్కొన్నారు. మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు- తెలిపారు.




అమరావతి,సెప్టెంబర్ 24(శ్రీచక్ర) ఏపీ అసెంబ్లీ బుధవారం రెండు బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. అక్వా డెవలప్‌మెంట్ అథారటీ- సవరణ బిల్లుతోపాటు- గ్రామ, వార్డు సచివాలయాల సవరణ బిల్లుకు ఆమోదం తెలిపాయి. బుధవారం అసెంబ్లీలో రెండు బిల్లులు..అక్వాకల్చర్‌డెవలప్‌మెంట్ అథారటీ- సవరణ బిల్లుతోపాటు- గ్రామ, వార్డు సచివాలయం చట్ట సవరణ బిల్లులను కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును మంత్రి డోలా శ్రీబాల అలాగే ఆక్వా, సహకార శాఖలకు సంబంధించి చట్ట సవరణ బిల్లును వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. కూటమి ఎమ్మెల్యేల మద్దతుతో సదరు బిల్లులకు ఆమోద ముద్ర వేశారు. మరోవైపు మంగళవారం అసెంబ్లీలో మూడు బిల్లులతోపాటు- ఒక తీర్మానానికి ఏకగ్రీవ ఆమోదం లభించిన విషయం విదితమే. ఎస్సీ వర్గీకరణ బిల్లు, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, భారతీయ నాగరిక్ సురక్షా సవరణ బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

# సీఎం చంద్రబాబుకు సీఐ శంకరయ్య లీగల్ నోటీసులు

**వివేకా హత్య కేసులో తన ప్రతిష్ఠకు**
**భంగం కలిగించారని ఆరోపణ**
**అసెంబ్లీలో క్షమాపణ చెప్పాలని డిమాండ్**





అమరావతి, సెప్టెంబర్ 24 (శ్రీచక్ర): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు పులివెందుల సీఐగా ఉన్న జె. శంకరయ్య ఏకంగా సీఎం చంద్రబాబుకే లీగల్ నోటీసులు పంపించారు. వివేకా హత్య కేసులో తన వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా దురుద్దేశపూరితంగా చంద్రబాబు పలుమార్లు తప్పుడు ప్రకటనలు చేశారని ఆరోపిస్తూ న్యాయవాది జి. ధరణేశ్వరరెడ్డి ద్వారా ఈ నెల 18న నోటీసులు పంపారు. అవి మంగళవారం వెలుగులోకి వచ్చాయి. అసెంబ్లీలో తనకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, తన ప్రతిష్ఠకు నష్టం కలిగించినందుకు రూ.1.45 కోట్ల పరిహారం చెల్లించాలని శంకరయ్య ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. 2019 మార్చిలో వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు పులివెందుల సీఐగా ఉన్న జె. శంకరయ్య సమక్షంలోనే నిందితులు ఆధారాలు ధ్వంసం చేశారని, రక్తపు మరకలు కడిగేశారని చంద్రబాబు పలుమార్లు ఆరోపించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ 2019లోనే శంకరయ్యను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. 'వివేకా హత్యపై కేసు నమోదు చేయక్కర్లేదంటూ కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఆయన అనుచరుడు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి నన్ను బెదిరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించొద్దని, మృతదేహంపై గాయాలున్నాయని ఎవరికీ చెప్పొద్దని నన్ను భయపెట్టారు అని శంకరయ్య తొలుత సీబీఐకి వాంగ్మూలమిచ్చారు. అయితే మేజిస్ట్రేట్ ఎదు ట వాంగ్మూలం నమో దు చేయడానికి రాకుండా తనకు వేరే పనులున్నా యంటూ దాట వేశారు. ఆ తర్వాత వారం రోజుల్లోనే (2021 అక్టోబరు 6న)


సిఐ శంకరయ్య

ఆయనపై సస్పెన్షన్ను నాటి వైకాపా ప్రభుత్వం ఎత్తేసింది. నిందితులు ప్రభావితం చేయటం వల్లే శంకరయ్య మాట మార్చారని సీబీఐ న్యాయస్థానాల దృష్టికి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు శంకరయ్య ఏకంగా ముఖ్యమంత్రికే లీగల్ నోటీసులివ్వటం చర్చనీయాంశంగా మారింది. శంకరయ్య ప్రస్తుతం కర్నూలు రేంజ్ లో వీఆర్లో ఉన్నారు.

# అమరావతిపై వైకాపా కుట్రలు

**మూడు రాజధానుల పేరిట ముక్కలు**
**వారి విధ్వంసాన్ని సరిచేస్తున్నా**
**త్వరగా..వేగంగా పునర్నిర్మాణ పనులు**
**అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నారాయణ**



అమరావతి,సెప్టెంబర్ 24(శ్రీచక్ర) : అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదని, అందుకే మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను తొలగించేందుకు రూ.30 కోట్లు- ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్-2లో భాగంగా అక్రమా లు జరిగింది నిజమే.దుర్విని యోగం జరిగింది.కమిటీ-నివేదికవచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని నారాయణ తెలిపారు. ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు,అధికారులు,ఉద్యోగుల నివాసాలు నిర్మాణం జరుగు తుందన్నారు. గత రెండు నెలలుగా వర్షాల వల్ల అమరావతి నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు అమరావతి పనుల్లో పాల్గొంటున్నారని.. మార్చి 31 నాటికి 3500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ, ... నలు పెట్టామని మంత్రి నారాయణ మౌలిక సదుపాయాలకు సంబంధించి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయ సమాధానం ఇచ్చారు.

# సంపాదకీయం

## క్రికెట్ మైదానం నుంచి ఉగ్రవాద శిబిరాల వరకు

భారత్?పాకిస్తాన్.. రెండూ దాయాది దేశాలే.. ఒకే తాను ముక్కలే.. కానీ ఏడు దశాబ్దాలుగా ఇరు దేశాల మధ్య శత్రుత్వం కొనసాగుతోంది. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. వైరం ఏటా పెరుగుతోంది. ఈ ఏడాది పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ వైరం మరింత పెరిగింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్.. భారత్ తలుచుకుంటే చరిత్ర పటంలో మిగలదు. కానీ, అక్కడి పాలకులు, ఉగ్రవాదులు పాకిస్తానీలకు అణువనువునా విద్వేషం పెంచి పోషిస్తున్నారు. భారత వ్యతిరేకులుగా మారుస్తున్నారు. ఇందుకు తాజా నిదర్శనం ఆసియా కప్ 2025 సూపర్ 4లలో భాగంగా సెప్టెంబర్ 21న జరిగిన భారత్?పాకిస్తాన్ మ్యాచ్ క్రికెట్ మ్యాచ్. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓపెనర్ సహీబ్‌జాదా ఫర్హాన్ తన 50 పరుగుల సందర్భంగా బ్యాట్‌ను తుపాకీలా పట్టుకుని కాల్చినట్లు అభినయించడం, హారిస్ రౌఫ్ 'రాఫెల్' విమానం కూల్చినట్లు చేతులతో సూచించడం వంటి సంఘటనలు ప్రపంచవ్యాప్తంగా వైరల్ అయ్యాయి. ఈ చర్యలు 'జెంటిల్‌మెన్స్ గేమ్' నుంచి యుద్ధ వాతావరణంగా మార్చాయి. మ్యాచ్ తర్వాత భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పాకిస్తాన్ కెప్టెన్‌తో షేక్ హ్యాండ్‌లు చేయకపోవడం, సిరీస్ గెలిస్తే పాకిస్తాన్ వ్యక్తి చేత అవార్డు స్వీకరించకపోవాలని నిర్ణయం తీసుకోవడం ఈ విద్వేషాన్ని మరింత ఊపందుకునేలా చేసింది.పాకిస్తాన్ క్రికెటర్లు మ్యాచ్‌లో చూపిన అభినయాలు క్రీడా స్ఫూర్తిని దెబ్బతీస్తూ, దేశంలోని ఉగ్రవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఫర్హాన్ తన బ్యాట్‌ను ఏకే?47 తుపాకీలా పట్టుకుని భారత జట్టు దిగ్బంధనం వైపు 'కాల్చినట్లు' చేయడం, రౌఫ్ 'రాఫెల్' విమానం కూల్చినట్లు చేతులతో సూచించి '6?0' అని చూపించడం (ఆపరేషన్ సిందూర్‌లో పాక్ 6 భారత విమానాలను కిందపడేశామనే తప్పుడు ప్రచారానికి సూచన) వంటివి సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలకు దారితీశాయి. ఈ చర్యలు పాకిస్తాన్ సమాజంలోని 'ముజాహిద్ మెంటాలిటీ'ని మైదానంలోకి తీసుకువచ్చినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇది క్రికెట్‌ను రాజకీయ ఆయుధంగా మార్చి, భారత్‌పై విద్వేషాన్ని ప్రదర్శించడానికి ఉదాహరణగా మారింది. ఫలితంగా, భారత జట్టు పాక్ ఆటగాళ్లతో దూరం పాటించడం మొదలుపెట్టింది, ఇది క్రీడా భావనలకు విరుద్ధమని అంతర్జాతీయ క్రికెట్ సంఘాలు చర్చిస్తున్నాయి.మే 7 భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) మరియు పాకిస్తాన్‌లోని 9 ఉగ్రస్థావరాలపై దాడి చేసి, 100 మంది ఉగ్రవాదులను చంపింది. ఈ దాడుల్లో జైష్?ఏ?మహ్మద్ (జెఎమ్) ప్రధాన కార్యాలయం బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుభానల్లా, లష్కర్?ఏ?తొయిబా (ఎల్‌ఎటి) మురీద్కేలోని మర్కజ్ తైబా వంటి కీలక స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడుల్లో జెఎమ్ ప్రధాని మసూద్ అజర్ కుటుంబ సభ్యులు 10 మంది మరణించారు, అతని సోదరుడు యూసుఫ్ అజర్ (1999 కాందహార్ విమాన హైజాక్ చేసినవాడు) సహా. మసూద్ అజర్ 1999లో భారత విమానాన్ని హైజాక్ చేసి విడుదలైన ముగ్గురు ఉగ్రవాదుల్లో ఒకడు, జెఎమ్‌ను స్థాపించి పార్లమెంట్, పుల్వామా దాడులకు కారణమయ్యాడు. ఈ దాడులు పాహల్గామ్ టెర్రర్ అటాక్ (ఏప్రిల్ 22, 2025లో 26 మంది మరణాలు)కు ప్రతీకారంగా జరిగాయి. ఈ సంఘటనలు పాక్ ఉగ్రవాద యంత్రాంగానికి తీవ్ర దెబ్బ తీసుకొచ్చాయి.ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్?ప్రాయోజిత ఉగ్రవాద సంస్థలు పీవోకే, పంజాబ్ నుంచి కైబర్ పక్తూంఖ్వా (కేపీకే)కు తమ స్థావరాలను తరలిస్తున్నాయి. జెఎమ్, ఎల్‌ఎటి, హిజ్బుల్ ముజాహిదీన్ (ఎచ్‌ఎమ్) వంటి సంస్థలు కేపీకేలోని మాన్సెహ్రా, గర్హీ హబీబుల్లా వంటి ప్రాంతాల్లో కొత్త శిబిరాలు నిర్మిస్తున్నాయి. ఈ తరలింపు భారత దాడుల నుంచి రక్షణ కోసం, అఫ్ఘనిస్తాన్ సరిహద్దు సమీపంలోని కఠిన భూభాగాన్ని ఉపయోగించడానికి జరుగుతోంది. సెప్టెంబర్ 14న మాన్సెహ్రాలో జెఎమ్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరగడం ఈ మార్పును స్పష్టం చేసింది. పాక్ ప్రభుత్వం ఈ చర్యలకు మద్దతు ఇస్తూ, ఉగ్రవాదులకు సురక్షిత ప్రదేశాలు అందిస్తోంది. ఇది భారత్‌పై తదుపరి దాడులకు తయారి చేస్తున్నట్లు తెలుస్తోంది.ధ్వంసమైన ఉగ్రస్థావరాల పునర్నిర్మాణంపై పాకిస్తాన్ ఉగ్రవాద యంత్రాంగం పట్టుదలను చూపిస్తోంది. బహావల్‌పూర్‌లోని సుభానల్లా కాంప్ కాంప్లెక్స్ (సరిహద్దు నుంచి 200 కి.మీ. దూరం), మురీద్కేలోని ఎల్‌ఎటి కేంద్ర కార్యాలయాలు పాక్ ప్రభుత్వ సహాయంతో పునర్నిర్మిస్తున్నాయి. మురీద్కేలో ఆగస్టు 18 నుంచి డిమాలిషన్ పూర్తి చేసి, సెప్టెంబర్ 7 నాటికి పునర్నిర్మాణం ప్రారంభమైంది, 2026 ఫిబ్రవరి నాటికి పూర్తి స్థాయికి చేర్చాలని లక్ష్యం. పాక్ ప్రభుత్వం 4 కోట్లు మద్దతు ఇచ్చింది, 'ఫ్లడ్ రిలీఫ్' పేరిట డబ్బులు సేకరిస్తూ ఈ పనులకు ఉపయోగిస్తున్నారు. ఈ చర్యలు ఉగ్రవాదాన్ని పునరుజ్జీవనం చేస్తూ, భారత్‌పై కొత్త ముప్పును సృష్టిస్తున్నాయి.ఆసియా కప్ మ్యాచ్‌లో పాక్ క్రికెటర్ల ప్రవర్తన, ఉగ్రస్థావరాల తరలింపు, పునర్నిర్మాణం భారత్?పాకిస్తాన్ మధ్య విద్వేషం ద్వంద్వాన్ని స్పష్టం చేస్తున్నాయి. క్రికెట్ మైదానంలో 'తుపాకీ, విమాన ధ్వంసం' అభినయాలు ఉగ్రవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుంటే, ఆపరేషన్ సిందూర్ తర్వాత కేపీకేలో కొత్త శిబిరాలు భవిష్యత్ దాడులకు సిద్ధం కావడాన్ని సూచిస్తున్నాయి. భారత్ ఈ ముప్పును చేసుకోవాల్సిన అవసరం ఉంది.

# విస్తృత అవగాహన కల్పించి మత్తు పదార్థాలను అరికట్టాలి

**పంట పొలాల్లో గంజాయి సాగు పై నిఘా పెట్టాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

**ప్రతి విద్యా సంస్థలో నో డ్రగ్స్ పై అవగాహన కల్పించాలి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**






కర్నూలు, సెప్టెంబర్ 24 (శ్రీచక్ర): ప్రజలు , విద్యార్థులకు మత్తు పదార్థాల పై పూర్తి అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలని మరియు పంట పొలాల్లో గంజాయి సాగు జరగకుండా చూడాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్కోర్డు సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు , పాఠశాలల మరియు కాలేజీ విద్యార్థులకు మత్తుపదార్థాలపై పూర్తి అవగాహనను కల్పించడం ద్వారా మత్తు పదార్థాల వినియోగం,రవాణా ను అరికట్టడం సాధ్యపడుతుందని తెలిపారు. తల్లిదండ్రుల కు మత్తుపదార్థాల పై పిల్లలు అవగాహన కల్పించగలరని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాయలసీమ యూనివర్సిటీ కి అనుబంధంగా ఉన్న డిగ్రీ కాలేజీలలో సోమవారంలోగా ఈగల్ టీమ్ ల ను ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.పాఠశాలలో, జూనియర్ కాలేజీలలో ఈగల్ టీం లను ఇద్దరు ఉపాధ్యాయులు , ఇద్దరు బాలురు మరియు ఇద్దరు బాలికలు చే ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. అన్ని విద్యా సంస్థలలో విద్యార్థులకు ప్రేయర్ మరియు ఇతర సమావేశాల సమయంలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించవలసిందిగా అధికారులను ఆదేశించారు. పంట పొలాలలో గంజాయి సాగుపై ప్రత్యేక నిఘా పెట్టాలని కలెక్టర్ వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ సిబ్బందికి బస్సులో ప్రయాణికుల రూపంలో వచ్చే పార్సెల్ లను జాగ్రత్తగా గమనించాలని మరియు ఆర్టీసీ వారి కొరియర్ సర్వీస్ లలో కూడా రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. పోలీసు శాఖ వారి దగ్గర మత్తు పదార్థాల వినియోగం, రవాణా అరికట్టడానికి వాటికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు , వీడియోలు సమీకరించుకుని అనునిత్యం ప్రజల తో సంపర్కంలో ఉండే ప్రభుత్వ యంత్రాంగం ద్వారా విస్తృతమైన అవగాహన కల్పిస్తామని , డిఎం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో నడిచే డి అడిక్షన్ సెంటర్ కు టెస్టింగ్ కిట్లు, అవసమైన సౌకర్యాలు కల్పిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో 250 పాఠశాలల్లో ఈగల్ టీంలు ఏర్పాటు చేయడమైనదని ఇంకా ఏర్పాటు చేయని వారు వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా మరియు ప్రతి శుక్రవారం విద్యార్థులను సమావేశపరిచి విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించవలసిందిగా పాఠశాల , జూనియర్ కాలేజ్ మరియు డిగ్రీ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీలు, క్లస్టర్ యూనివర్సిటీ , రాయలసీమ యూనివర్సిటీ విద్యాసంస్థలను ఆదేశించారు. పెద్ద తుంబలం గ్రామం లో గంజాయి పంటను అంతర పంటగా సాగు చేస్తుండగా గుర్తించి 3కే కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిని ఉద్దేశించి ఇటువంటి పంటల సాగుపై మీ సిబ్బంది ద్వారా నిఘా ఉంచాలని , చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, జూనియర్, కాలేజీ డిగ్రీ కాలేజీలో అందరికీ ఆగుపడేలాగా మత్తు పదార్థాల నివారణకు సంబంధించిన పెయింటింగ్ వేయించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్తు పదార్థాలను రవాణా చేసిన ఎడల ఎన్ డి పి ఎస్ 47 చట్టం కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ అధికారులకు తెలియజేశారు. ఈగల్ సెల్ కు చెందిన సుజన్ కుమార్ ఈ సందర్భంగా కేసుల వివరాలను, చేస్తున్న ఎన్ఫోర్స్మెంట్ యాక్టివిటీని , లోటు పాట్లు వివరించారు.ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఈడి మైనారిటీస్ సబీహా పర్వీన్, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శాంతకుమారి, ఆర్టిసి ఏ ఓ సుధారాణి , ఏడి డిజేబుల్ ఫాతిమ సుల్తానా, అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి, డిఎంహెచ్వో శాంతికళ ,ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సుధీర్ బాబు , బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, డిసి లేబర్ వెంకటేశ్వర్లు,క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అఖీరా బాను, ఆర్ ఐ ఓ లాలెప్ప, ఎన్ కార్డ్ ఇంచార్జ్ సుజన్ కుమార్, మెడికల్ కాలేజ్, వైద్య అధికారులు, డిగ్రీ కాలేజ్, జూనియర్ కాలేజ్ ల ప్రిన్సిపాల్ లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు.!!

**– ఇసుక లోడింగ్ కి సంబంధించి 5 కొత్త డీసిల్టేషన్ పాయింట్ లకు అనుమతులు జారీ... – జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి..**



కర్నూలు:సెప్టెంబర్ 25.(శ్రీచక్ర):అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని, ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ కమిటీ లు సమర్థవంతంగా పని చేయాలన్నారు.మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు చురుగ్గా పని చేయాలన్నారు. జిల్లాలో సి.బెళగల్ మండలంలో కొత్తకోట - 3, కే.సింగవరం-3,ఈర్లదిన్నె -3,ముడుమాల -3,పాలదొడ్డి -3 మొత్తం కలిపి జిల్లాలో 5 కొత్త డీసిల్టేషన్ పాయింట్ లకు అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు.అదే విధంగా కొత్తగా హోళగుంద మండలం కి సంబంధించి ముడతమాగి,నందవరం మండలం కి సంబంధించి నాగులదిన్నె,జోహరాపురం మొత్తం 3 రీచ్ లకు టెండర్ లను పిలవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 12 లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు.సమావేశంలో కర్నూలు ఆర్డీఓ సందీప్,మైనింగ్ అధికారి రవిచంద్,కర్నూలు టౌన్ డి.ఎస్.పి బాబు ప్రసాద్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ రెడ్డి,డిపిఓ భాస్కర్,డిటిసి శాంత కుమారి,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,పత్తికొండ ఆర్డీఓ భరత్ లు తదితరులు పాల్గొన్నారు.

# పీ4 సర్వే పై అధికారులకు శిక్షణ కార్యక్రమం




మంత్రాలయం , సెప్టెంబర్ 24, (శ్రీచక్ర) : మంత్రాలయం మండలంలో పీ4 సర్వే ను వేగవంతం చేయాలని ఎంపిడివో నూర్జహాన్ సచివాలయ అధికారులకు సూచించారు. బుధవారం ఎంపిడివో కార్యాలయంలో గ్రామ సచివాలయ సిబ్బంది ,మండల స్థాయి అధికారులకు పీ4 సర్వే పైశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ, గ్రామాల్లో వీలైనంత త్వరగా సర్వే ను చేపట్టాలన్నారు. బంగారు కుటుంబాలు , మార్గదర్శకాలకు మధ్య సమన్వయం చేయాల్సిన బాధ్యత గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులదేన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ డిగ్రీ కళాశాలల బంద్ పై ప్రభుత్వం స్పందించాలి..: జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా.!!






ఎమ్మిగనూరు :సెప్టెంబర్ 26.(శ్రీచక్ర):రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల బంద్ కొనసాగడం ద్వారా డిగ్రీ కళాశాలలో పనిచేసే లెక్చరర్ల కుటుంబాలు ఇబ్బంది పడుతున్నట్లు ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా తెలిపారు.బుధవారం ఎమ్మిగనూరు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట పట్టణంలోని అన్ని డిగ్రీ కళాశాలల అధ్యాపకులు అందరూ కలిసి ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో బందువల్ల ఇటు ఉన్నతమైన వృత్తిలో కొనసాగుతున్న లెక్చరర్ల కుటుంబాలు రోడ్డున పడుతూ అటు విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణంలో కీలకమైన ఉన్నత విద్యను అభ్యసించే డిగ్రీ దశలో బందుల ద్వారా విద్యార్థులు విద్యకు దూరమై విలువైన భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్గా తీసుకొని వెంటనే ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో చర్చించి సమస్యను పరిష్కరించాలని విద్యాశాఖ మంత్రిని కోరడం జరిగింది.విద్యా సంవత్సరం ప్రారంభంలో అడ్మిషన్లు జరుగుతున్న సందర్భంలో ఈ బంధు జరుగుతున్నందున చాలామంది విద్యార్థులు డిగ్రీ విద్యను వదిలేసే ప్రమాదముంది.తద్వారా భవిష్యత్ తరాలకు తీరని నష్టం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వం ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి వెంటనే బందును విరమించుకునేలా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిద్దరాముడు ఆఫజల్, రాజశేఖర్,పాలరాజ్,ఇర్ఫాన్,ధనుంజయా,స్రవంతి ,లక్ష్మి, అర్చన తదితరులు పాల్గొన్నారు..

# దుర్గా మాత ను దర్శించుకున్న.. వై. ప్రదీప్ రెడ్డి



మంత్రాలయం ,సెప్టెంబర్ 24, (శ్రీచక్ర) : దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాఘవేంద్ర నగర్ లోని ప్రధాన రహదారి పై కొలువుదీరిన దుర్గా మాత అమ్మవారిని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తో కలిసి బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతి ఇచ్చారు. అనంతరం ఆయన కు శ్రీ భవానీ యూత్ సభ్యులు, వేద పండితులు తీర్థ ప్రసాదాలను అందజేసి, శాలువ కప్పి సన్మానించారు. అదే విధంగా తాయమ్మ అవ్వకు, శ్రీ మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులి చ్చారు. పూజారులు ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, వీరేష్ స్వామి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదించారు. అనంతరం దుర్గా దేవి విగ్రహం ఏర్పాటు చేసిన శ్రీ భవానీ యూత్ రూ 20 వేలు, తాయమ్మ ఆలయ పూజారులకు రూ. 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు గోరుకల్లు కృష్ణ స్వామి, కురువ మల్లికార్జున, శివకుమార్, జనార్దన్ రెడ్డి, వీకేసీ రాఘవేంద్ర, వీరారెడ్డి, బాలరాజు, రామాంజి, గాలెప్ప, మారెప్ప, వీరేష్, భీమ, సుంకన్న, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

# ఓజీ ఫీవర్ 50 అడుగుల పవన్ కళ్యాణ్ కటౌట్‌కు అంబరానంటిన సంబరాలు

నంద్యాల , సెప్టెంబర్ 24(శ్రీచక్ర)–?నంద్యాల పట్టణంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సంబరాలు అంబరాన్ని తాకాయి. రాబోయే 'ఓజీ' సినిమా విడుదల కాకముందే, పట్టణం మొత్తం ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. అభిమానులు తమ అభిమాన నటుడిపై ఉన్న ప్రేమను చాటుతూ, సంగీత్ థియేటర్ వద్ద ఏకంగా 50 అడుగుల భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కటౌట్ పట్టణంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.?ముందస్తు విజయోత్సవ అభినందనలు!?ఈ సంబరాల్లో అభిమానులు డీజే పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, బాణసంచాకాల్చితమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి, "ఆల్ ది బెస్ట్ ఓజీ" అంటూ పవన్ కళ్యాణ్‌కు ముందస్తుగానే విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మెగా ఫ్యాన్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంబరాల్లో జనసేన పార్టీ నాయకులు పిడతల సుధాకర్, పబ్బతి రవి, సాయి, సందీప్, ప్రసాద్ తదితరులు పాల్గొని అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.?'ఓజీ' సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను, పవన్ కళ్యాణ్‌కు ఉన్న అపారమైన అభిమాన బలాన్ని ఈ సంబరాలు మరోసారి నిరూపించాయి.

## విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తాం మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



కర్నూలు, సెప్టెంబర్ 24 (శ్రీచక్ర ): పూణే (మహారాష్ట్ర)లో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు జరిగిన 2 నేషనల్ లెవెల్ కల్చరల్ ఫెస్టివల్ 2౨25 లో టీజీ వెంకటేష్ ఫైనాన్స్ అకాడమీకి చెందిన 11 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీజీ వెంకటేష్ ఫైనాన్స్ అకాడమీ భారత్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు చేసుకోవడం గర్వకారణంగా భావిస్తున్నాం. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి భార్గవ్ కుమార్ తో పాటు హరినాథ్, మోక్షిత పూజిత యోషిక భార్గవి పూజిత హర్షిత శృతిక షణ్ముఖి గీతాన్విత లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ చిన్నారులనందరిని టీజీ వెంకటేష్ దృశ్యాలతో సత్కరించి మన్మధు ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఆశీర్వదించారు. ఈ విధంగా జాతీయస్థాయిలో యువతను ప్రోత్సహించడానికి పీజీ వెంకటేష్ ప్రోత్సాహంతో టి జి బి స్టూడెంట్ అండ్ యూత్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ స్థాపించినట్లు డాక్టర్ కె వి భార్గవ్ కుమార్ తెలియజేశారు ఈ సమస్త ముఖ్య ఉద్దేశం. దేశభవిషత్తు మెరుగుపరచడం కోసం విద్యార్థుల్లో మరియు యూత్ లో చైతన్యం కలిగించడం. దేశభక్తిని పెంపొందించడానికి ఎస్సే రైటింగ్ మరియు ఎలక్ట్రిషన్ కాంపిటీషన్స్ నిర్వహించడం. యువతలో లీడర్షిప్ క్వాలిటీస్ పెంపొందించడం. యువతను జాతీయస్థాయి లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొన చేయడం. యువత వాలంటరీ కార్యక్రమాలు ( బ్లడ్ డొనేషన్, సానిటరీ, మ్యూచువల్ హెల్ప్, కల్చరల్ ఎక్స్చేంజ్, లాంగ్వేజ్ ఎక్స్చేంజ్ మ్యూజిక్ డాన్స్ ) నిర్వహించడం. సమాజ సేవకు దేశాభివృద్ధికి యువతను ప్రోత్సహించడం ఇలాంటి అంశాలలో వారికి అభివృద్ధి కలిగించాలన్న ఆశయముతో ఈ సంస్థను స్థాపించడం జరుగుతుందని పీజీ వెంకటేష్ పై నాట్ అకాడమీ అధినేత డాక్టర్ భార్గవ్ కుమార్ తెలిపారు. ఈ సంస్థలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కళాశాలకు చెందిన విద్యార్థులు యువత మన కర్నూల్ లోనే కాదు యావత్ కర్నూల్ జిల్లా లోని యువత ఇందులో పాల్గొని వారిలో ఉన్న ఉత్తేజాన్ని మరియు కలను జాతీయస్థాయిలో ప్రదర్శించడానికి మేము ప్రోత్సహిస్తామంటూ టీజీ వెంకటేష్ విద్యార్థుల కోసం మరియు యువత కోసం ఈ సంస్థను స్థాపిస్తున్నట్టు తెలిపారు.

## స్వచ్ఛతే సేవ శుభ్రమైన సమాజమే శ్రేయస్కరం

### నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్




కర్నూలు, సెప్టెంబర్ 24 (శ్రీచక్ర): జిల్లా ప్రజలందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ, "స్వచ్ఛతే సేవ ? శుభ్రమైన సమాజమే శ్రేయస్కరం" అనే సందేశాన్ని ఆచరణలో పెట్టాలని నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్ కోరారు. బుధవారం స్వచ్ఛతా హి సేవ ఉద్యమం కార్యక్రమంలో భాగంగా నన్నూరు టోల్ ప్లాజా వద్ద నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్ గారు వారి టీం ఐఈటీం మరియు రాయలసీమ ఎక్స్ప్రెస్ వే ప్రాజెక్టు హెడ్ మదన్ మోహన్ గారు వారి టీం పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్, రాయలసీమ ఎక్స్ప్రెస్ వే ప్రాజెక్టు హెడ్ మదన్ మోహన్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ ఉద్యమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతోం దన్నారు.. ఈ కార్యక్రమం ద్వారా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడం మరియు స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా నన్నూరు టోల్ ప్లాజా వద్ద పరిసర ప్రాంతాల శుభ్రం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.. అనంతరం మొక్కలు నాటి ప్రజలతో స్వచ్ఛత పట్ల ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్ వారి టీం ఐఈటీం మరియు రాయలసీమ ఎక్స్ప్రెస్ వే ప్రాజెక్టు హెడ్ మదన్ మోహన్ గారు వారి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## వన దుర్గా అలంకరణలో శ్రీ మంచాలమ్మ



మంత్రాలయం, సెప్టెంబర్ 24(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో గ్రామ దేవత శ్రీ మంచాలమ్మ వనదుర్గా మాత అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. దేవి శరన్నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో శ్రీ మంచాలమ్మకు విశేష కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారిని వనదుర్గ అలంకరణలో ముస్తాబు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా ఆదిపరాశక్తి మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ మఠంలో నిర్వహించిన రథోత్సవాల్లో పాల్గొన్నారు.

# మెగా మెగా డీఎస్సీ -2025 లో భాగంగా ఎంపికైన అభ్యర్థులను విజయవాడలో నిర్వహించే సభకు వెళ్లేందుకు అని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాం:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి









కర్నూలు, సెప్టెంబర్ 24 (శ్రీచక్ర): మెగా డీఎస్సీ -2025లో భాగంగా ఎంపికైన అభ్యర్థులు విజయవాడ లో నిర్వహించే సభకు వెళ్లేందుకు అని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి బస్సుల్లో పంపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు మెగా డీఎస్సీలో అర్హత పొందిన అభ్యర్థులకు విజయవాడలో ఈ నెల 25వ తేదీన నియామక పత్రాలను అందించనున్న సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2805 మంది అభ్యర్థులను వారి అటెండెంట్ ల తో సహా 123 బస్సులలో తీసుకెళ్తున్న నేపథ్యంలో జెండా ఊపి బస్సులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మెగా డీఎస్సీ - 2025 లో ఎంపికైన అభ్యర్థులకి ఈ నెల 25 వ తేదీన విజయవాడలో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి చేతులమీదుగా ఎంపిక నియామక పత్రాలు అందజేయడము జరుగుతుందన్నారు.. అందులో భాగంగాజిల్లాలోఎంపిక కాబడిన మొత్తం 2805 మందిని రాయలసీమ యూనివర్సిటీ నుండి మొత్తం 123 బస్సులలో అని రకాల సౌకర్యాలు కల్పించి పంపడం జరిగిందన్నారు.. ప్రతి బస్సుకు ఒక పోలీస్ ఎస్కార్టు, బస్సులలో మెడికల్ కిట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు... అదే విధంగా ప్రతి బస్సుకు డిపార్ట్మెంట్ నుండి ముగ్గురు అధికారులను బస్సు ఇన్చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు.. ప్రతి 10 బస్సులకు ఒక నోడల్ ఆఫీసర్ పర్యవేక్షిస్తారన్నారు. నరసరావు పేట మరియు గుంటూరు లో మహిళలకు (8 కేంద్రాలు) మరియు పురుషులకు (10 కేంద్రాలు) విడివిడిగా ఏర్పాటు చేసిన 18 కేంద్రాలలో రాత్రి బస ఏర్పాటు చేయడమైనదన్నారు.. కార్యక్రమము విజయవంతంగా ముగించుకున్న అనంతరము బస్సులు తిరిగి జిల్లా కేంద్రాలకు యథావిధిగా బయలుదేరుతాయన్నారు..కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు..

# రహదారుల్లో ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలి:జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి





కర్నూలు, సెప్టెంబర్ 24 (శ్రీచక్ర): రహదారుల్లో ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్ స్పాట్స్ గా గుర్తించిన రహదారి ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ లాంటి ఏర్పాట్లను త్వరితగతిన చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి, నేషనల్ హై వే కర్నూలు,అనంతపురం, కడప ప్రాజెక్ట్ డైరెక్టర్లను ఆదేశించారు..అలాగే పోలీస్ శాఖ ప్రతిపాదించిన విధంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నేషనల్ హై వేస్ కు సంబంధించిన రోడ్లలో 84 అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డ్రైవర్ ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగకుండా అవగాహన కల్పించాలని ఆర్టీసీ, రవాణా శాఖల అధికారులను ఆదేశించారు. ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను ఒక నెల లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు కు సంబంధించిన ప్రతిపాదనలను అక్టోబర్ 10 వ తేదీ లోపు జనరల్ బాడీ సమావేశంలో ఆమోదం తీసుకుని ప్రభుత్వానికి పంపాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. అలాగే ఉల్చాల, గాయత్రి ఎస్టేట్ జంక్షన్ అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే నగరం లో జరుగుతున్న ఇతర సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఆదోని మంత్రాలయం, ఆలూరు తదితర ప్రాంతాల్లో ఉన్న ఆర్ అండ్ బి రోడ్లలో రాత్రి పూట ప్రమాదాలు జరుగకుండా వెలుతురు ఇచ్చే రోడ్ స్టడ్స్ ను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఎస్ ఈ కి సూచించారు. నగరంలో ఇన్స్టాల్ చేసిన సీసీ కెమెరాల నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే మరో 135 సీసీ కెమెరాలను త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ మునిసిపల్ కమిషనర్ కు సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిటిసి శాంత కుమారి, నేషనల్ హై వే ప్రాజెక్ట్ డైరెక్టర్ లు, పంచాయతీ రాజ్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# పరిశ్రమల స్థాపనకు వీలుగా నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, సెప్టెంబర్ 24 (శ్రీచక్ర): పరిశ్రమల స్థాపనకు వీలుగా ఆయా శాఖలు నిర్దేశించిన గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం మరిన్ని పరిశ్రమలను స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు..పారిశ్రామిక అభివృద్ధి ద్వారా తలసరి ఆదాయం, జిడిపి పెరుగుతుందన్నారు. అదే విధంగా ఉన్న పరిశ్రమలకు మనం శాఖా పరంగా అవసరమైన సహకారం అందించాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉండాలన్నది ముఖ్యమంత్రి గారి ఉద్దేశ్యమని తెలిపారు. అందువల్ల సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులకు గడువు లోపు అనుమతులను మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కు సంబంధించి 19, కర్మాగారాల విభాగానికి సంబంధించి 1, భూగర్భ జల శాఖ కు సంబంధించి 1, ఏపీఎస్పీడీసీఎల్ కి సంబంధించి 1, లీగల్ మెట్రాలజీ కి సంబంధించి 57 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటికి వేగవంతంగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు నీటిని సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు షాపులలో బరువు యంత్రాలను తనిఖీ చేస్తున్నారా? లేదా?? అని కలెక్టర్ లీగల్ మెట్రాలజీ అధికారిని ఆరా తీశారు?? 15 రోజులో అన్నీ తనిఖీ చేయాలని, 15 రోజులలో తర్వాత తనిఖీ చేస్తానని కలెక్టర్ లీగల్ మెట్రాలజీ అధికారిని ఆదేశించారు..పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 5 క్లెయిమ్ లకు రూ.35 లక్షల 92 వేల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 5 క్లెయిమ్స్ కు సంబంధించిన 5 మంది ఎస్సీ లకు రూ. 35,92,201/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు.సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం అశోక్ కుమార్, పరిశ్రమల శాఖ డిడి జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, నాబార్డ్ డిడిఎం సుబ్బారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ కుమార్ రెడ్డి, , ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఐలా సెక్రెటరీ జగన్ మోహన్ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# ఇంటికన్నంకు పాల్పడిన దొంగతో పాటు కానిస్టేబుల్ అరెస్ట్:5 తులాల బంగారు ఆభరణాలు రికవరీ



కర్నూలు , సెప్టెంబర్ 24 (శ్రీచక్ర ): 2025వ సంవత్సరం ఫిబ్రవరి నెల 19వ తారీఖున కర్నూలు నగరం కల్లూరులోని తెలుగు వీధిలో నివాసం ఉంటున్న కారు డ్రైవర్ గురుస్వామి వారు ఇంట్లో లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వారి ఇంటిలోనికి అక్రమంగా ప్రవేశించి బీరువాలో దాచుకున్న సుమారు 11 తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ15 వేల నగదును ఎత్తుకు వెళ్ళినట్లు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు 4బిష్త్ర టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మేరకు కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పి జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నాలుగో పట్టణ ఇన్స్పెక్టర్ విక్రమ సింహ, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ షాకీర్ , కానిస్టేబుళ్లు ఎల్లా శివుడు , సుబ్బరాయుడులు ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి విచారణలో భాగంగా ఈ మధ్యకాలంలో జైల్ల నుంచి రిలీజ్ అయినటువంటి నిందితుల వివరాలను సేకరించి వారిని సాంకేతిక పరిజ్ఞానంతో ఆరా తీస్తుండగా దొంగతనం జరిగిన టైంలో గుడివాడకి చెందిన జగదీశ్ కదలికలు ఉన్నట్టుగా గమనించడం జరిగింది. ఇతని గురించి పూర్తి స్థాయిలో ఆరా తీసి నిఘా ఉంచడం జరిగింది. నిన్నటి రోజున జగదీశ్ మరియు ఇతనికి సహకరించిన వ్యక్తి కర్నూల్ వస్తున్నారన్న సమాచారం పై ఇద్దరినీ మిస్టర్ ఇడ్లీ హోటల్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించిన వారిని పై కేసు ముద్దాయిలుగా నిర్ధారించుకొని అరెస్ట్ చెయ్యడం జరిగింది.వారి నుండి 5 తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేయడం జరిగింది. నేరానికి వినియోగించిన కృపానందం పల్సర్ మోటార్ సైకిల్ ని కూడా సీజ్ చేసి, వారిని రిమాండ్ కి తరలించడం జరిగింది. నిందితులు జగదీష్, తండ్రి చిన్నా ఏ చిన్నరావ్, వయసు 25 సంవత్సరాలు, సీతార్ సెంటర్, విజయవాడ సిటీ, గుడివాడ విలేజ్ ఒ మండల్, కృష్ణ జిల్లా.ఎద్దుల కృపానందం తండ్రి దేవరాజు, లక్ష్మి టౌన్ షిప్, కర్నూల్సి జగదీశ్ పై 25 కి పైగా దొంగతనం కేసులు ఉన్నాయి.వి ఇతనికి సహకరించిన కృపానందం, కర్నూల్ రెండవ బెటాలియన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తూ గత ఆగష్టు లో కంభం పోలీస్ వారు అరెస్ట్ చేసి గిద్దలూరు జైలులో ఉంచగా సస్పెన్షన్ లో ఉన్నాడు.

## జర్నలిస్ట్ క్రీడాకారులకు షూ పంపిణీ చేసిన శా ఫ్ డైరెక్టర్ జగదీశ్వరి





పోలవరం సెప్టెంబర్ 24 ( శ్రీ చక్ర)క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలిగించి శరీరానికి ఆరోగ్యాన్ని అందిస్తాయని స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. అక్టోబర్ ఐదు నుండి ఎనిమిదో తారీకు వరకు జెసాఫ్ ఆధ్వర్యంలో అనంతపురంలో జరగనున్న జర్నలిస్టు క్రికెట్ పోటీలకు వెళుతున్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జట్టును ఆమె అభినందించారు. క్రికెట్ జట్టుకు ఆమె స్పోర్ట్స్ షూస్ ను అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్రంలో వారి సంక్షేమం కొరకు కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. అనంతపురంలో జరిగే క్రికెట్ పోటీలకు వెళ్లే ఉమ్మడి జిల్లా జర్నలిస్టులు క్రికెట్ కప్ తో తిరిగి రావాలని ఆమె ఆకాంక్షించారు

## పదహైదువేల సచివాలయాలు వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్మించింది



గుత్తి : సెప్టెంబర్ : 24 శ్రీచక్ర) లక్ష యాబై వేల సచివాలయ ఉ ద్యోగులను నియమించిందివారిద్వారా నాలుగులక్షలకోట్లు అర్హులకు అవినీతి లేకుండా నగదు అందించిందివైఎస్సార్సీపీ ఐటీ విభాగంజిల్లా అధ్యక్షుడు వై రాజశేఖరరెడ్డిరాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో 15500 సచివాలయాలు నిర్మించింది పి ఎర్రగుడి సచివాలయం వద్ద వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి వివరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండుసంవత్సరాల కరోనా కష్టకాలన్ని భరించి ఇన్ని కొత్త సచివాలయాలు అధునాతన సౌకర్యాలతో లక్షా యాభైవేల సచివాలయ ఉద్యోగులను నియమించారు ప్రపంచంలో ఎక్కడా ఐదు సంవత్సరాల కాలంలో ఇంత అభివృద్ధి చేయలేదన్నారు.వార్డు సచివాలయ వ్యవస్థ. ఈ వ్యవస్థను 2019లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా, వేగంగా, గ్రామ స్థాయిలోనే అందించడమే.ప్రతి గ్రామం / వార్డులో ఒక సచివాలయం ఏర్పాటు చేశారు.ఇందులో వివిధ శాఖల (రెవిన్యూ, పంచాయతీ, మునిసిపల్, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం మొదలైనవి) సిబ్బంది పనిచేస్తారు.ప్రతి సచివాలయంలో సగటున 10?12 మంది సిబ్బంది ఉంటారు.సచివాలయాల ద్వారా 500కు పైగా ప్రభుత్వ సేవలు (సర్టిఫికెట్లు, పెన్షన్లు, రేషన్, హౌసింగ్, విద్యుత్, పథకాల దరఖాస్తులు) అందించబడుతున్నాయి.గ్రామ సచివాలయం గ్రామ సచివాలయం, పట్టణ ప్రాంతాల్లో వార్డు సచివాలయంగా పనిచేస్థాయిగ్రామ/వార్డు స్థాయిలో భారతదేశంలో మొదటి సారిగా పథకాలు ప్రజలకు ఇంటి దగ్గరలోనే అందించడం.పారదర్శకత మరియు సమయపాలనతో సేవలు అందించడం.ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ ద్వారా సమాచారం, సాయం అందించడం. సులభంగా చెప్పాలంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సచివాలయాలు అంటే ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించే కేంద్రాలు అన్నారు ఇలాంటి ఎన్నో పథకాలకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల ఉపాధ్యక్షుడు రంగనాథ్ రెడ్డి మహాలింగ తదితరులు పాల్గొన్నారు.

## మట్కా బీటర్ అరెస్ట్.. కేసు నమోదు..!

తుగ్గలి, సెప్టెంబర్ 24 శ్రీచక్ర) మండల పరిధిలోని జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో బోడబండతండా (మీటేతాండ) గిరిజన గ్రామం సమీపంలో ఉన్న బోడబండ పక్కిరప్ప స్వామి ఆలయం వద్ద నంద్యాల జిల్లా ప్యాపిలి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి బుధవారం మట్కా రాస్తూ పట్టుబడడంతో అతని వద్ద నుంచి రూ.1,650 నగదుతో పాటు ఆ నగదుకు సరిపడా మట్కా చీటీలను అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకుని అతనిపై గ్యాంబ్లింగ్ కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు జొన్నగిరి పోలీస్ స్టేషన్ ఎస్సై మల్లికార్జున పాత్రికేయులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామాలలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిని సారించామని తద్వారా శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిని ఎంత మాత్రం ఉపేక్షించబోమని అలాంటి వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో స్థానిక జొన్నగిరి పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో తప్పిదాలు కూటమి ప్రభుత్వపై నెట్టవద్దు గొల్లపాలెం

**- కుయ్యేరు రహదారిపై కూటమి నేతలు హెచ్చరిక**
**ప్రజలకు జవాబుదారీగా కూటమి ప్రభుత్వం.రహదారి నిర్మాణానికి ఆలస్యం నిధులు విడుదల కాకపోవడమే**
**అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం**





కాజులూరు, సెప్టెంబర్ 24( శ్రీచక్ర)ప్రజలకు జవాబుదారీగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వంపై మోపి ప్రజల్లో మన్ననలు పొందడానికి ప్రయత్నిస్తే చూస్తూ సహించబోమని కాజులూరు మండలానికి చెందిన పలువురు కూటమి నేతలు పలువురు హెచ్చరించారు. ఈ మేరకు మండల కేంద్రమైన కాజులూరులో ఉమ్మడి పార్టీ కార్యాలయం నందు గొల్లపాలెం -కుయ్యేరు రహదారి పనులు నిలిచిపోవడంపై స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తుందని ఇక్కడ రహదారికి 13 సంవత్సరాలు క్రితమే నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేసి అంచెంచలుగా గత పాలకులు కాలయాపన చేశారని పేర్కొన్నారు. ఈ రహదారి విషయంలో సుమారు 14 కోట్ల రూపాయలు బిల్లులు రాకపోవడంతో రహదారి పనులు కాంట్రాక్టు చేయటానికి ముందుకు రావటం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే మంత్రి సుభాష్ ఈ రహదారి విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు త్వరగా వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. న్యూ డెవలప్మెంట్ బ్యాంకు సహాయంతో విడుదల కావలసిన నిధులు కాబట్టి ఆలస్యం అవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే 2025 -26 ఆర్థిక సంవత్సరానికి ఈ నిధులు వచ్చేలా మంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వంపై వేసి ప్రజల్లో మన్ననలు పొందటానికి ప్రయత్నం చేస్తున్నారని, గతంలో అభివృద్ధిని మరిచి సంక్షేమపై దృష్టి పెట్టిన నాటి పాలకులు మొత్తం భక్షించి రహదారులకు వచ్చే బిల్లులు సైతం కాంట్రాక్టులకు ఇవ్వకుండా వేరే పథకాలు మల్లించిన సంఘటనలు లేవా అని ధ్వజమెత్తారు. కాజులూరు ప్రజలు సంఘటతంగా ఉంటారని వారి మధ్యలో విష బీజాలు జల్లే ప్రయత్నం మానుకోవాలనివీరబాబు సూచించారు. కూటమి ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయాడానికి ప్రయత్నాలు చేస్తే మీ పప్పులు ఉడకవని , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సంయుక్త కృషితో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధి ని శంకించడానికి అర్హత లేదని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ దృష్టిలో పెట్టుకుని నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధికి మరింత కృషి చేస్తున్నారని అదేవిధంగా గ్రామీణ అభివృద్ధి శాఖలో మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇప్పటికే గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి అభివృద్ధికి శ్రీకారం చుట్టారని అన్నారు. గతంలో ఐదు ,పది సంవత్సరాలు పాలన చేసిన నేతలు మళ్లీ తమ వారసులను దింపే ఆలోచనలో ప్రజల మధ్య విష ప్రయోగాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు . గత పాలకులను ఏకరువుపెట్టే రికార్డులు తయారవుతున్నాయని త్వరలో ప్రజల్లోకి తీసుకెళ్ళారు న్నట్లు పేర్కొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే అభివృద్ధి సంక్షేమమేనని వాటికి కట్టుబడి ఉందని అందుకనే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పుదాల కారణంగా రహదారి పనులు కుఆటంకం జరుగుతుందని ఈరహదారి పనిపై మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారని, ఇటీవల కాలంలో ఈరహదారిపై కొన్ని దుష్టశక్తులు విషప్రచారం చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ రహదారి విషయంలో ప్రజలయితే ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ అభివృద్ధి విషయంలో ముందుంటుందని బిల్లులు లేట్ అయిన కారణంగానే రహదారి పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు .ఈవిషయాన్ని మంత్రి సుభాష్ ప్రజలకు తెలిసేలా సమావేశం ఏర్పాటు చేసి చెప్పమన్నట్లు డాక్టర్ బాబు ఈసంధర్బంగా పేర్కొన్నారు. కూటమి నాయకులు దేగల సతీష్ వనుం వీరబ్రహ్మం, దడాల నాగార్జున, తదితరులు రహదారిపై మాట్లాడారు కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు బోండా వెంకన్న, ఆర్యటన సొసైటీ అధ్యక్షులు కోట తాత అబ్బాయి,యాళ్ల రవి, వెంకట్రావు, అప్పారావు, పలువురు కోటమనేతులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీని స్వసక్తితో బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యం





రామచంద్రపురం, సెప్టెంబర్ 24( శ్రీచక్ర) స్త్రీని స్వశక్తితో బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా స్వస్థనారి స్వస్తిక్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని 11వ వార్డు కౌన్సిలర్ కేతా సుజాత అన్నారు. బుధ వారం బ్రాడీపేట 5 ఐదవ సచివాలయం యూపీ హెచ్సీ నందు స్వస్తి నారి స్వస్తిక్ పరివార అభియాన్ వైద్య పోషకాహార శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం లో డాక్టర్ సుధీర్ వైద్య బృందం మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వ హించి ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ మహిళలకు అందుబాటులో ఉన్న సమయాన్ని తగు రీతిలో ప్రాధాన్యతా క్రమంలో గడపడం, దిన చర్యలో శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వడం, టెక్నాలజీ వాడుతూ తేలికగా వని చేయడం అలవర్చుకోవాలన్నారు, నుసాధ్యం అయ్యే లక్ష్యాలను నిర్ణయించు కోవడం, విశ్రాంతికి తగు నమయం కేటాయించడం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వడం లాంటివి విధిగా చేపట్టా లన్నారు. వైద్యులు డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ మహి ళలు తమ పని ఒత్తిడిలో తగు పోషకాహారాన్ని తీసుకోవడంలో విఫలం అవుతూ ఉంటారన్నారు. అందరూ తిన్న తర్వాత మిగిలిన దానిని తిని తమ అనారోగ్యాలను కొని తెచ్చుకుంటారన్నారు. సమతుల్య పోషకాహారం తీసుకోవడం, పోషకాహార లోపాలను గమనించి అహార అలవాట్లు మార్చు కోవడం, ప్రతి రోజు తగు నీటిని తాగడం, బరువును అదుపులో ఉంచుకోవడం, పోషకాహారాన్ని మాత్రమే తినడం ఫాస్ట్ ఫుడ్ వాడ కాన్ని తగ్గించడం, శరీర స్వభావాన్ని బట్టి ఆహారం ఎంపిక చేసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటూ మహిళలు తమ ఆరోగ్యా లను కాపాడుకోవాలన్నారు మానసిక వికాసానికి అవ సరమైన వ్యాయామా లు, ఒత్తిడి నియంత్రణ, మానసిక స్పష్టత, నిద్రలేమి సమస్యను దూరం చేయ డం, అశావహ సామాజిక సంబంధాలను నెలకొల్పా లన్నారు, నిలకడను పెంచు కోవడం, వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం, ఆత్మ గౌరవా న్ని కాపాడుతుంటే ముందుకు సాగడం లాంటివి కొన సాగించాల న్నారు. మహిళలు తమ జీవనశైలిని తగు రీతిలో మార్చుకుంటూ, పోషకా హారం తీసుకుంటూ, కుటుంబ శ్రేయస్సుతో పాటు తమ ఆరోగ్యం పరిరక్షించు కుంటూ ఇతరులకు మార్గ దర్శకులుగా నిలుస్తూ, ఆదర్శ మహిళగా దూసు కుపోతూ, సామాజిక చైతన్యాన్ని కలుగజేస్తూ, వృత్తిలో రాణిస్తూ ముం దుకు సాగడానికి ప్రతిన బూనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ వైద్య సిబ్బంది మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవాలయాల కంటే పవిత్రమైనవి విద్యాలయాలు

**విద్యతోనే సమాజ పురోగతి సాధ్యం**
**కుయ్యేరు హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో**
**మంత్రి తండ్రి సత్యం, మాజి మంత్రి చిక్కాల**







కాజులూరు, సెప్టెంబర్ 24( శ్రీచక్ర)చదువును బోధించే విద్యాలయాలు దేవాలయాల కంటే అతి పవిత్రమైనవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావులు పేర్కొన్నారు. కాజులూరు మండలం కుయ్యేరు హైస్కూల్ లో బుధవారం జరిగిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను మించిన సంపద మరొకటి లేదని, విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధ్యమని అన్నారు. హైస్కూల్ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఉపాధ్యాయులు, దాతలు, గ్రామస్తులు హైస్కూల్ పురోభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారని ప్రశంసించారు. హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, విద్యార్థులు క్రమశిక్షణతో బంగారు భవితకు బాటలు వేసుకుని ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.హైస్కూల్ అభివృద్ధిలో గత పాలకులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, అధ్యాపకులు, గ్రామస్తుల కృషి వర్ణించలేనిదన్నారు.హైస్కూల్ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన వీర రాఘవయ్య, కరణం, మాగాపు రాంబాబు, ప్రసాద్ రావుల కృషి స్ఫూర్తిదాయకం అన్నారు.అలాగే స్కూలు నిర్మాణం నుంచి ఈరోజు వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని హైస్కూల్ అభివృద్ధికి పాటుపడిన కుయ్యేరు మనసబు, స్థానిక ఉపాధ్యాయులు సాయి, సుబ్రహ్మణ్యం, రామస్వామి త్రిమూర్తులు, శ్రీరామచంద్ర బాబాయిలు, మూర్తి, సత్తిరాజు గంగాధర్, అలాగే మిగిలిన ఉపాధ్యాయులకు గ్రామస్తులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యను ప్రోత్సహించడానికి మంత్రి సుభాష్ తో పాటు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. 24, 25 తేదీల్లో రెండు రోజులపాటు ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు డాక్టర్ బాబు, ఉంగరాల వెంకటేశ్వరరావు, హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో చేరిన పలువురు !!





ఎమ్మిగనూరు : సెప్టెంబర్ : 24 శ్రీచక్ర) బుధవారం పట్టణంలోని ఊబా కాలనీ బిజెపి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కమ్మ తోట రామకృష్ణ సమక్షంలో 21వ వార్డు కౌన్సిలర్ దయాసాగర్ . ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. వారిలో ముఖ్యంగా 24 వ వార్డు చెందిన బ.మల్లికార్జున, పరమేష్, వీరేష్, హనుమంతు, స్వామి . తదితరులు అలాగే 6 వార్డుకు చెందిన రామాంజనేయులు, వారి మిత్రబృందం 7 వార్డు జహంగీర్,17 వార్డు హనుమంతు, మల్లేష్ తదితరులు , 29 వార్డు దీపక్, చిరంజీవి, రాజు.. తదితరులు సుమారుగా 77 మంది బిజెపిలో చేరిన వారు.ఉన్నారు చేరిన అనంతరం వారు మాట్లాడుతూ.. మాకు బిజెపి సిద్ధాంతాలు నచ్చి మరియు నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడం కోసం మా వంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ నిర్భర్ భారత్ ఎమ్మిగనూరుడ మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజ్ దేశాయ్ , బిజెపి సీనియర్ నాయకులు లలిత్ జైన్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బిఎల్ నారాయణ, 22వ వార్డు ఇన్చార్జ్ శ్యామ్ ,టౌన్ ప్రధాన కార్యదర్శి ఉప్పర చరణ్, లోకేష్, సురేంద్ర వివిధ వార్డు లా ఇన్చార్జులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడుగురు సంతకాలు పెట్టేస్తున్నారే

విజయవాడ, సెప్టెంబర్ 24, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు డబుల్ గేమ్ ఆడుతున్నారా? అధినేతకు ఒప్పించుకోలేక సతమతమవుతున్నారా? శాసనసభకు హాజరవుతున్నారా? హాజరైతే సభలో ఎందుకు కనిపించరు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. మంత్రి నారా లోకేష్ వైసీపీ ఎమ్మెల్యేల హాజరుపై మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ శపథం చేసిందని.. అప్పట్లో సభకు హాజరు కాలేదని.. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి శపథం చేశారని.. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సభకు వచ్చామని చెప్పి సంతకాలు పెడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. దీంతో కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు సంతకాలు పెట్టడం పై చర్చ ప్రారంభం అయింది. జగన్మోహన్ రెడ్డి మాత్రం తమకు ప్రతిపక్ష హోదా ఇచ్చేవరకు సభకు హాజరు కామంటున్నారు. ఈ నేపథ్యంలో లోకేష్ ప్రకటన పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సంఖ్యా బలంగా ప్రతిపక్ష హోదాకు ఈ సంఖ్య సరిపోదు. అయితే తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు హాజరవుతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్తున్నారు. అయితే ప్రతిపక్ష హోదా అనేది తాము ఇచ్చేది కాదని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. కోర్టుకు వెళ్లి తెచ్చుకోవాలని సూచిస్తున్నారు. ఇంకోవైపు వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం సభకు హాజరు కావాలని కోరుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆయన రాజకీయ కారణాలు చెప్పి వారికి చెక్ చెపుతున్నారు. ఇటువంటి తరుణంలో ఏం చేయాలో వైసీపీ ఎమ్మెల్యేలకు పాలు పోవడం లేదు. అందుకే వారు అసెంబ్లీకి వచ్చి సంతకాలు పెట్టి వెళ్ళిపోతున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి వారంతా కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారే. 11 మంది ఎమ్మెల్యేలు ఏడుగురు కొత్తగా శాసనసభకు ఎన్నికయ్యారు. ఆపై ఆర్థికంగా అంత శ్రీమంతులు కూడా కాదు. సభలో అడుగుపెట్టి అధ్యక్షా అనాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది. కానీ తమ అధినేత జగన్మోహన్ రెడ్డి మాత్రం తమను అదుపు చేస్తున్నారన్న బాధ వారిలో ఉంది. పోనీ కూటమి పార్టీలోకి జంప్ చేస్తామంటే అటు నుంచి ఆహ్వానాలు లేవు. అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు పాటిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం వారిలో ఉంది. ఇంకోవైపు జీతభత్యాలు సైతం కోల్పోతారు. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు పాటించలేక.. సభ లోపలికి వెళ్లలేక.. సంతకాలు పెట్టి వస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. వైసీపీ ఎమ్మెల్యేలు డబుల్ గేమ్ ఆడుతున్నట్లు కూడా స్పష్టం అవుతోంది. కానీ జగన్ మోహన్ రెడ్డి ఇవేవీ పట్టించుకోవడం లేదు. ఒకసారి శాసనసభ అధికారులకు కానీ.. సిబ్బందిని కానీ సంప్రదిస్తే ఎంతమంది వైసీపీ నేతలు వచ్చి సంతకం పెడుతున్నారు అన్నది తేలిపోనుంది. కానీ జగన్మోహన్ రెడ్డి అంత సాహసం చేయడం లేదు. అలాగని తమ పార్టీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లి సంతకాలు పెడుతున్న విషయం ఆయనకు తెలియదు అని కూడా అనలేము.

# ఆదినారాయణ వర్సెస్ సీఎం రమేష్




కడప,సెప్టెంబర్ 24, ఏపీలోకూటమిలో క్రమశిక్షణ కట్టు దాటుతోంది. ముఖ్యంగా రాయలసీమలో పరిస్థితి అదుపు తప్పుతోంది. కడప జిల్లాలో బిజెపి ఎమ్మెల్యే వర్సెస్ బిజెపి ఎంపీ అన్నట్టు పరిస్థితి మారింది. ఏకంగా ఎంపీ కి చెందిన కంపెనీపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గత కొద్ది రోజులుగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. ఇద్దరూ ఒకే పార్టీలో ఉన్నా సఖ్యతగా ఉండడం లేదు. ముఖ్యంగా జమ్మలమడుగు నియోజకవర్గంలో సీఎం రమేష్ పెత్తనం ఏంటి అని ఆదినారాయణ రెడ్డి వర్గం జీర్ణించుకోలేకపోతోంది. అందుకే ఇప్పుడు దాడులకు దిగినట్లు తెలుస్తోంది. అయితే గతంలోనే ఆదినారాయణ రెడ్డి పై బిజెపి హై కమాండ్ కు సీఎం రమేష్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇప్పుడు ఏకంగా దాడికి దిగడంతో సీఎం రమేష్ సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇద్దరిదీ ఒకటే నియోజకవర్గం.. జమ్మలమడుగు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచారు ఆదినారాయణ రెడ్డి. అదే సమయంలో అనకాపల్లి ఎంపీ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు సీఎం రమేష్. స్వతహాగా పారిశ్రామికవేత్త. ఆపై సొంత నియోజకవర్గం జమ్మలమడుగులో అదానీ గ్రూపు ఆధ్వర్యంలో ఓ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి.. సబ్ కాంట్రాక్ట్ పొందారు సీఎం రమేష్. ఆయన నేతృత్వంలోని రిత్విక్ కన్స్ట్రక్షన్ సంస్థ 77 కోట్ల రూపాయల టెండర్ దక్కించుకుంది. ఇది ఎంత మాత్రం ఆదినారాయణ రెడ్డి వర్గానికి రుచించలేదు. తాను శాసనసభ్యుడిగా ఉండగా.. ఎంపీ ఎలా దక్కించుకుంటారు అన్నది ఆదినారాయణ రెడ్డి నుంచి వస్తున్న అభ్యంతరమట. అయితే ఇది చినికి చినికి గాలి వానలా మారి ఏకంగా రిత్విక్ కంపెనీ పై దాడి చేసే పరిస్థితి వచ్చింది. ఈ హఠాత్పరిణామంతో రిత్విక్ కంపెనీ ప్రతినిధులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అదే సమయంలో పోలీసులు సైతం చేతులెత్తేశారు. దీనిపై బీజేపీ హై కమాండ్కు మరోసారి ఫిర్యాదు చేసేందుకు సీఎం రమేష్ సిద్ధపడుతున్నారు.ఆదినారాయణ రెడ్డి తో పాటు సీఎం రమేష్ దిజమ్మలమడుగు నియోజకవర్గమే. తెలుగుదేశం పార్టీలో బలమైన నేతగా ఎదిగారు సీఎం రమేష్. అప్పట్లో టిడిపి ద్వారా రాజ్యసభకు వెళ్లారు. అదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు ఆదినారాయణ రెడ్డి. అప్పటినుంచి వారిద్దరి మధ్య వైరం నడుస్తోంది. 2014 తర్వాత ఆదినారాయణ రెడ్డి టిడిపిలో చేరారు. అప్పుడు కూడా వారి మధ్య సఖ్యత లేదు. అయితే 2019 ఎన్నికల తరువాత ఆ ఇద్దరు నేతలు బిజెపిలో చేరారు. అయితే సీఎం రమేష్ ఉత్తరాంధ్ర నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. కానీ తనకున్న పలుకుబడి, పరపతితో నిర్మాణరంగంలో కాంట్రాక్టులు దక్కించుకుంటున్నారు. ఈ క్రమంలోనే జమ్మలమడుగులో పర్యాటక శాఖకు సంబంధించి ఓ నిర్మాణ టెండర్లు దక్కించుకున్నారు. అది ఎంత మాత్రం ఆదినారాయణ రెడ్డి వర్గానికి మింగుడు పడడం లేదు. అందుకే తరచూ వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయితే ఈ ఇద్దరి పుణ్యమా అని కూటమి పార్టీల్లో ఐక్యత లోపిస్తోంది. అయితే గతంలో ఆదినారాయణ రెడ్డి ఇదే మాదిరిగా జెసి ప్రభాకర్ రెడ్డి తో పంచాయితీ పెట్టుకున్నారు. చివరకు అది సీఎంవో కార్యాలయం వరకు వెళ్ళింది. కానీ సీఎం రమేష్ తో తలెత్తిన వివాదం మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. చూడాలి బిజెపి హై కమాండ్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో..?

# ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్యే

శ్రీకాకుళం సెప్టెంబర్ 24, ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. మరో 15 ఏళ్ల పాటు కూటమి కొనసాగుతుందని అధినేతలు భావిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తుంటే అందుకు విరుద్ధంగా ఉంది. మూడు పార్టీల సమన్వయ లోపం స్పష్టమవుతోంది. ఏకంగా అసెంబ్లీ వేదికగా బిజెపి ఎమ్మెల్యే ఒకరు.. టిడిపి ఎమ్మెల్యే పై ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కుట్రలు చేస్తున్నారని.. వైసీపీ నేతలతో చేతులు కలిపారని.. వ్యతిరేక మీడియాలో కథనాలు రాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి వచ్చింది. కూటమి పార్టీల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అవుతోంది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు.. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పై అసెంబ్లీ వేదికగా సంచలన ఆరోపణలు చేశారు.శ్రీకాకుళం జిల్లాలో పొత్తులో భాగంగా ఎచ్చెర్ల స్థానాన్ని బిజెపికి కేటాయించారు. ఆ పార్టీ అభ్యర్థిగా నడికుదుటి ఈశ్వరరావు పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగు పెట్టారు. అయితే ఎచ్చెర్ల నియోజకవర్గంలో క్వారీలు అధికంగా ఉంటాయి. ఈ తరుణంలో గత వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున క్వారీలకు అనుమతులు ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా అప్పట్లో అనుమతులు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఆ మరుసటి రోజే ఓ క్వారీ తవ్వకాలకు సంబంధించి వైసీపీ నేతకు భూగర్భ గనుల శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారు. సదరు నేత క్వారీలో గ్రావెల్ తవ్వకాలకు సిద్ధపడగా స్థానికులు అడ్డుకున్నారు. అదే విషయంపై ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఆయన సైతం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. క్వారీకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వొద్దని సూచించారు. అప్పటినుంచి వివాదం నడుస్తూనే ఉందిఅయితే సదరు క్వారీ యాజమాన్యం నుంచి ఎచ్చర్ల ఎమ్మెల్యే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని.. ముడుపులు ఆశిస్తున్నారని.. ఇవ్వకపోవడం వల్లే ఎమ్మెల్యే వ్యతిరేకిస్తున్నారు అంటూ ప్రభుత్వ వ్యతిరేక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే సదరు క్వారీ యజమాని కి అనుకూలంగా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యవహరిస్తున్నారు. భూగర్భ గనుల శాఖ అధికారులపై నేరుగా ఒత్తిడి చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఎచ్చెర్ల నియోజకవర్గంలో రవికుమార్ ప్రమేయంపై విమర్శలు ఉన్నాయి. సదరు క్వారీ యజమాని వైసీపీ నేత అయినా.. రవికుమార్ మద్దతు తెలపడం పై మాత్రం కూటమి పార్టీల నేతల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. అయితే ఇటీవల వరుస కథనాలు రావడంతో ఎచ్చర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. సాటి కూటమి ఎమ్మెల్యే తనపై ఇలా వ్యవహరించడం పై ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారుప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా నిన్న జీరో అవర్లో ఎచ్చర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు మాట్లాడారు. తన మనసులో ఉన్న బాధను వ్యక్తపరిచారు. నేరుగా కూన రవికుమార్ పేరు చెప్పకుండా పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే అంటూ సంబోధిస్తూ.. ఆయన తనపై కుట్ర చేశారని.. లేనిపోని ఆరోపణలు చేయిస్తున్నారని.. వ్యతిరేక మీడియాలో కథనాలు రాయిస్తున్నారని.. తనకు ఏ సంబంధం లేదని.. దేవుడు పై ప్రమాణం చేస్తున్నాను అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలా శ్రీకాకుళం జిల్లాలో కూటమి పార్టీల ఎమ్మెల్యేల మధ్య ఫైట్ తారస్థాయికి చేరడం సంచలనంగా మారింది.

# నిరంతరం భక్తుల్లోనే..

**భక్తులతో మమేకమవుతూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటూ..**

**సమస్య ఏదైనా ఉంటే అక్కడికక్కడే సరిదిద్దుతూ..**

**భక్తుల మన్ననలు పొందుతున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ**

దసరా మహోత్సవాలకు చేసిన ఏర్పాట్లు బాగున్నాయా.. మీకు ఏమైనా ఇబ్బంది ఉందా.. ఇలా భక్తులతో మాట్లాడుతూ.. ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇచ్చి సరిదిద్దుతూ ముందుకు సాగుతున్నారు.. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ..అప్పుడు ఇప్పుడు అని కాదు. ఆ ప్రాంతం ఈ ప్రాంతం అని కాదు.. ప్రతిచోటకు చురుగ్గా కదులుతూ క్యూ లైన్ లలో సైతం భక్తులతో కలసి అడుగులు వేస్తూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. సమస్యలు ఏవైనా అక్కడికి అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిఒక్కరికి సంతృప్తికరంగా అమ్మను దర్శించుకునేలా దిశా నిర్దేశం చేస్తున్నారు. 11 రోజులపాటు కొనసాగే శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అక్కడికక్కడే...అప్పటికప్పుడే... శాశ్వత పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను భక్తులు ప్రశంసిస్తున్నారు. ప్రధానంగా దర్శనం కోసం భక్తులు వేచి చూచే సమయం తగ్గించడం... దర్శనానంతరం... లడ్డు ప్రసాదాల.. విక్రయ కేంద్రాల వద్ద రద్దీని నివారించడం..

# స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ దూరం

విజయవాడ, సెప్టెంబర్ 24, ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభం అయింది. మరో మూడు నెలల్లో స్థానిక సంస్థల ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ముందుగా మున్సిపల్ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది. తరువాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని చూస్తోంది. చివరిగా ప్రాదేశిక ఎన్నికలు పూర్తి చేయాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయం తీసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు



వెళ్లకుండా ఎన్నికల సంఘం ఈ నిర్ణయానికి రాదు. మరోవైపు మంత్రి నారా లోకేష్ సైతం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కూటమి పార్టీల ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాల్లో సమీక్షలు జరిపి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు ఇస్తున్నారు. దీంతో ఎట్టి పరిస్థితుల్లో వచ్చే మార్చిలోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తవుతాయని ఒక అంచనా ఉంది. అయితే ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రం ఎటువంటి కదలిక లేదు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసలు ఉద్దేశం ఏంటి అనేది తెలియడం లేదు.మొన్నటికి మొన్న పులివెందులతో పాటు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలు జరిగాయి. పులివెందులలో అయితే కనీసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు రాలేదు. వాస్తవం చెప్పాలంటే ఉప ఎన్నికల తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటాయి. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. మున్సిపల్ ఎన్నికల సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని అప్పటి టిడిపి ఆరోపించింది. అందుకే అటు తరువాత వచ్చిన ప్రాదేశిక ఎన్నికలను బహిష్కరించింది. ముందుగా పంచాయితీ సర్పంచ్ ఎన్నికలు జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా గెలుచుకుంది. అదే ఊపుతో మున్సిపల్ ఎన్నికలను కొనసాగించింది. అప్పట్లో ఉన్న వాలంటరీలతో పాటు సచివాలయ వ్యవస్థను సద్వినియోగం చేసుకుంది. వ్యవస్థలన్నీ తన చెప్పు చేతల్లో పెట్టుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో విజయం సాధించిందని టిడిపి ఆరోపించింది. అందుకే ప్రాదేశిక ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది.అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు అడుగు వేస్తోంది. కానీ ఇప్పటికీ పార్టీ నాయకులు యాక్టివ్ కాలేదు. స్థానిక నేతలు పెద్దగా క్రియాశీలకంగా లేరు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి విముఖత చూపుతున్నారు. అనవసరంగా పోటీకి దిగి చేతులు కాల్చుకోవడం కంటే దూరంగా ఉండడమే మంచిదన్న నిర్ణయానికి వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సైతం కేంద్ర బలగాల పరిధిలో ఎన్నికలు జరగాలని ప్రకటనలు చేస్తోంది. అప్పుడే ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తారని చెబుతోంది. అయితే కేంద్ర బలగాలు లేకపోతే మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించే ఉద్దేశం కనిపిస్తోంది. అయితే ఏపీలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిపై ఒక ప్రకటన చేసే పరిస్థితి అయితే మాత్రం కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# పార్టీ మారితే కేసులు ఉండవా

ఏలూరు, సెప్టెంబర్ 24,రాజకీయాలు అంతే... రాజకీయాల్లో ఓపిక.. సహనం అవసరం.. అధికారం లేకపోతే పార్టీ మారితే ఎవరూ కేర్ చేయరు. పక్కన ఉండే నలుగురైదుగురు కోటరీ నాయకులు తప్ప ఎవరూ పెద్దగా కలిసేందుకు కూడా ఆసక్తి చూపరు. ప్రస్తుతం మాజీ మంత్రి ఆళ్లనాని పరిస్థితి అలాగే తయారైంది. ఆళ్ల నాని వైసీపీలో ఒక వెలుగు వెలిగారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా ఏదో ఒక పదవి పొందారు. అలాగనుకుంటే వైసీపీ అధికారంలోకి రాకముందే ఆళ్లనానిని జగన్ ఎమ్మెల్సీ చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ చీఫ్ జగన్ తన కేబినెట్ లో చోటు కల్పించడమే కాకుండా



మొదటి విడతలోనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా చేశారు. అయితే వైసీపీ అధికారం కోల్పోవడంతో ఆళ్లనాని వైసీపీని వీడి టీడీపీలో చేరిపోయారు.... తొలి నుంచి ఆళ్ల నాని టీడీపీ చేరికకు ఆ పార్టీ నేతలు అంగీకరించలేదు. ఏలూరు జిల్లా టీడీపీ నేతలు ఆళ్ల నాని పార్టీలో చేరికపై తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో పలు సార్లు ఆయన చేరికకు బ్రేకులు పడినా చివరకు పార్టీ నాయకత్వం ఏలూరు జిల్లా నాయకులకు నచ్చ చెప్పి పార్టీ కండువా కప్పేసింది. సీనియర్ నేతల నుంచి ద్వితీయ శ్రేణి నేతల వరకూ ఆళ్ల నాని పార్టీలో చేరడాన్ని ఇప్పటికీ జీర్ణించుకోవడం లేకపోతున్నారు. అసలు జిల్లాలో ఆళ్లనాని అంటూ ఒక నేత ఉన్నారన్న విషయం ఇటు టీడీపీ నేతలతో పాటు ఆయన అనుచరులు కూడా మర్చిపోయారట. ఏలూరు జిల్లాను ఒకప్పుడు వైసీపీ హయాంలో శాసించిన నాని ఇప్పుడు వేళ్లు విరుచుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. పార్టీలో చేరి ఎనిమిది నెలలు కావస్తున్నా బయటకు రావడం లేదు. చివరకు పార్టీ కార్యక్రమాలకు కూడా ఆళ్లనానికి పిలుపులు లేవు. అసలు ఆళ్లనానిని తమ నాయకుడిగా టీడీపీ నేతలు గుర్తించడం లేదు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తమపై పెట్టిన అక్రమ కేసులకు ఆళ్ల నాని ప్రధాన కారణమని భావించడం వల్లనే అంతటి వ్యతిరేకతను టీడీపీ క్యాడర్, లీడర్ల నుంచి ఆళ్ల నాని ఎదుర్కొంటున్నారు. అలాగని నిన్న గాక మొన్న పార్టీలో చేరి స్థానిక నాయకత్వం తీరుపై అధినాయకత్వానికి ఫిర్యాదు చేసే పరిస్థితి కూడా లేదు. దీంతో ఆళ్ల నాని అనవసరంగా పార్టీ మారానా? అన్న బాధలో ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో ఆళ్ల నానికి టీడీపీ టిక్కెట్ దొరకడం కూడా కష్టమేనని అంటున్నారు.

# వైసీపీలో నెంబర్ 2 రచ్చ

తిరుపతి,సెప్టెంబర్ 24, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్ తరువాత ఎవరు? అధినేత తరువాత స్థానం ఎవరిది? జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచేది ఎవరు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైసిపి ఆవిర్భావం నుంచి జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఒక వలయం పనిచేసింది. విజయసాయిరెడ్డి, వై వి సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.. ఇలా ఒక రక్షణ వలయం ఉండేది. కానీ ఇప్పుడు కొందరు నేతలు పార్టీకి దూరమయ్యారు. మరికొందరు కేసుల్లో చిక్కుకొని జైలు పాలు అయ్యారు. ఈ క్రమంలో జగన్మోహన్ రెడ్డి ఒంటరి అయ్యారు. సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వారు ఉన్నా.. జగన్మోహన్ రెడ్డి సొంత మనుషులకు నియమించుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మారిన రాజకీయ పరిస్థితులు, ముసురుకొస్తున్న కేసులు దృష్ట్యా జగన్మోహన్ రెడ్డి ముందు ఆలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తన భార్య భారతి రెడ్డిని రాజకీయాల్లోకి తేవాలని.. పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో కుటుంబ సభ్యులు ఎవరు రాజకీయాల్లోకి రాలేదు. ముఖ్యంగా కుటుంబంలో మహిళలు రాజకీయాలకు దూరంగా ఉండేవారు. కానీ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో.. జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడేందుకు ముందుకు వచ్చారు తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల. కొడుకు కోసం పులివెందులలో పోటీ చేశారు విజయమ్మ. కాంగ్రెస్ అధినాయకత్వంతో విభేదించి మరి రంగంలోకి దిగారు. చెల్లెలు షర్మిల అయితే ఊరు వాడ ప్రచారం చేశారు. అన్న జగన్మోహన్ రెడ్డి కోసం ఏకంగా పాదయాత్ర చేశారు. తన అన్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు పరితపించారు. కానీ ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డికి తల్లి, చెల్లి ఇద్దరూ దూరమయ్యారు.జగన్మోహన్ రెడ్డితో సుదీర్ఘకాలం ప్రయాణం చేశారు విజయసాయిరెడ్డి. రాజకీయాల్లోకి రాకమునుపే జగన్మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు కొనసాగించేవారు. ఈ క్రమంలోనే జగన్ అవినీతి కేసుల్లో విజయసాయిరెడ్డి కూడా 16 నెలలు పాటు జైల్లో ఉండి పోయారు. వైసిపి ఆవిర్భావంలో విజయసాయిరెడ్డి పాత్ర కీలకం. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అన్ని విధాల కృషి చేశారు విజయసాయిరెడ్డి. జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచే క్రమంలో విజయసాయిరెడ్డి చేసే కృషి అంతా అంతా కాదు. అటువంటి విజయసాయిరెడ్డి ఇప్పుడు పార్టీకి గుడ్ బై చెప్పారు. మరోవైపు బాబాయ్ వైవి సుబ్బారెడ్డి యాక్టివ్ గా లేరు. పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సైతం అరెస్ట్ అవుతారని ప్రచారం నడుస్తోంది. ఇటువంటి సంక్లిష్ట సమయం కొనసాగుతున్న నేపథ్యంలో.. తనకు అండదండగా నిలిచేందుకు తన భార్య భారతి రెడ్డిని జగన్ రంగంలోకి దించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే భారతి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలతో తరచూ ఫోన్లో మాట్లాడుతూ పార్టీ స్థితిగతులను తెలుసుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# భక్తులు ఈ సూచనలు పాటించాలి

**తిరుపతి జిల్లా ఎస్పీ ఏల్. సుబ్బరాయుడు**

తిరుపతి,దసరా సెలవులు, లో తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం వుండడంతో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు వీడియో సందేశం ద్వారా ప్రజలకు పలు సూచనలు చేసారు.శ్రీవారి దర్శనం, వాహన సేవలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అలిపిరి నుండి తిరుమల వరకు భద్రతా చర్యలు పటిష్టం చేశారు. చిన్నారుల రక్షణ కోసం చైల్డ్ ట్యాగింగ్ సిస్టం అమలు చేస్తున్నారు. భక్తులు తక్కువ లగేజీతో రావాలి, క్యూ పద్ధతిని తప్పనిసరిగా పాటించాలని అయన అన్నారు.వాహన సేవ సమయంలో చిల్లర నాణేలు విసరరాదు. వాహనాలను కేవలం నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలి. ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ఆర్టీసీ, టీటీడీ బస్సులను వినియోగించాలి. మత్తు పదార్థాలు, మద్యం తీసుకొని వస్తే కఠిన చర్యలు తప్పవు. ఘాట్ రోడ్లలో ర్యాష్ డ్రైవింగ్ కఠినంగా నిషేధం. గ్యాలరీల్లో కూర్చుని ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా శ్రీవారి సేవలను ఆరాధించాలని అన్నారు.సోషల్ మీడియాలో నిరాధార ఆరోపణలు, అసభ్య వ్యాఖ్యలు చేయకుండా బాధ్యతతో వాడుకోవాలి. "ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే 112 నంబర్కు కాల్ చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ను సంప్రదించండి. మీ సహకారంతోనే శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించగలుగుతామని ఎస్పీ విజ్ఞప్తి చేశారు....

# స్పోర్ట్స్ న్యూస్

## టీమిండియాను ఈజీగా మట్టి కరిపిస్తాం: బంగ్లా కోచ్

ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో భాగంగా నేడు(సెప్టెంబర్ 24) బంగ్లాదేశ్ జట్టుతో టీమిండియా సూపర్-4 మ్యాచ్ జరగనుంది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా ఈ కీలక మ్యాచ్ జరగనుంది. ఇండియా కాలమానం ప్రకారం.. నేడు రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం



కానుండగా.. ఇందులో టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ కీలక మ్యాచ్‌కు ముందు బంగ్లాదేశ్ కోచ్ ఫిల్ సిమన్స్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. టీమిండియాను ఓడించడం అంత కష్టమేమీ కాదని.. మేము మా బెస్ట్ ఆటతీరును కనబరిస్తే వారిని గెలవగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బంగ్లాదేశ్ కోచ్ ఫిల్ సిమన్స్ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ.. భారత్ ప్రపంచంలో నంబర్ వన్ టీ20 జట్టు కావచ్చని.. కానీ మేము గెలవలేమన్నది నిజం కాదన్నారు. ప్రతీ జట్టుకు భారత్‌ను ఓడించే సామర్థ్యం ఉంటుందన్నారు. మేము మా శక్తి మేరకు ఆడితే తప్పులు రాబట్టి, మ్యాచ్ ను మలుపు తిప్పగలమని వ్యాఖ్యానించారు. ఆ సత్తా బంగ్లాదేశ్ కు ఉందని స్పష్టం చేశారు. 3 గంటల మ్యాచ్ లో ఫలితం ఎప్పుడైనా మారవచ్చని.. అందుకే ఇవాళ బంగ్లాదేశ్ గెలుస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే శ్రీలంకను ఓడించామని.. టీమిండియాను కూడా ఓడిస్తామని హెచ్చరించారు. తాము ఆసియా కప్ టైటిల్ గెలిచేందుకు వచ్చామని.. బలమైన జట్లను ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉన్నామంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. బంగ్లా కోచ్ ఫిల్ సిమన్స్ చేసిన సంచలన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి.బంగ్లాదేశ్ జట్టు బుధవారం టీమిండియాతో, తర్వాత రోజు(సెప్టెంబర్ 25) పాకిస్తాన్ జట్టుతో తలపడనుంది. వరుసగా రెండు మ్యాచ్‌లు ఇవ్వడం అన్యాయమని బంగ్లా కోచ్ ఫిల్ సిమన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా బ్యాక్ టు బ్యాక్ మ్యాచ్‌లు జరగడం వల్ల ఆటగాళ్లపై ఒత్తిడి పెరుగుతుందని.. ఇది ఏ జట్టుకైనా అసమంజసమని ఆయన వ్యాఖ్యానించారు.

## పాక్ కవ్వింపులకు బ్యాట్‌తోనే బదులిచ్చారు:టీమిండియా కోచ్

టీమిండియా బ్యాటర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మలపై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ప్రశంసల జల్లు కురిపించాడు. పాకిస్థాన్ ఆటగాళ్లు పదే పదే కవ్వింపులకు గురిచేసినా ఏకాగ్రత కోల్పోకుండా బ్యాట్‌తోనే బదులిచ్చారని కొనియాడాడు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో కవ్వింపులకు స్పందించకుండా ఆడటం చాలా కష్టమని, కానీ తమ ఆటగాళ్లు జట్టు ప్రణాళికలకు కట్టుబడి ఆడారని తెలిపాడు. బంగ్లాదేశ్‌తో బుధవారం జరగనున్న సూపర్-4 మ్యాచ్ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న ర్యాన్ టెన్ డస్కాటే.. పాకిస్థాన్ బౌలర్ హారీస్ రౌఫ్, ఓపెనర్ ఫర్హాన్ తీరును తప్పుబట్టాడు.'పాకిస్థాన్‌కు మంచి ఆరంభం లభించింది. కానీ దానికే వారు(ఫర్హాన్ తుపాకీ ఎక్కిపెట్టే సెలెబ్రేషన్స్) అలా సంబరాలు చేసుకున్నారని నేను అనుకోవడం లేదు. పరిస్థితిని బట్టి పాక్ ఆటగాళ్లు అలా ఎందుకు ప్రవర్తించారో..? ఏమి చూపించాలనుకున్నారో అనే విషయాన్ని నేను మీకు చెప్పాల్సిన అవసరం లేదు. అది మీకు కూడా తెలుసు. కానీ మేం మాత్రం క్రికెట్‌కు మాత్రమే కట్టుబడి ఆడాం. పాకిస్థాన్ బౌలింగ్ యూనిట్ నుంచి వచ్చిన కవ్వింపులు, వారు మాట్లాడిన మాటలు, చేసుకున్న సంబరాలు చూస్తే.. ఏ ఆటగాడైనా నియంత్రణలో ఉండటం కష్టం. కానీ మా ఆటగాళ్లు బ్యాట్‌తోనే బదులిచ్చారు.గెలుపుతోనే వారి అత్యుత్సాహాన్ని తిప్పికొట్టారు. హారీస్ రౌఫ్ అలా ఎందుకు ప్రవర్తించాడో మాకు అనవసరం. కానీ మా ఆటగాళ్లు సహనం కోల్పోకుండా ఉండటం పట్ల మేం గర్వపడుతున్నాం. మా ఆటగాళ్లు బ్యాట్‌తోనే వారి అక్కసును ఎదుర్కొన్నారు. మా వల్ల వారికి కొన్ని సమస్యలు ఉన్నాయని తెలుసు. అయితే మా ఆటగాళ్లు ప్రవర్తించిన తీరు పట్ల మేం సంతోషంగా ఉన్నాం.'అని ర్యాన్ టెన్ డస్కాటే చెప్పుకొచ్చాడు.బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా ఆడుతాడని, అతనికి రెస్ట్ ఇచ్చే ఉద్దేశం లేదని స్పష్టం చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీ వెస్టిండీస్‌తో సిరీస్‌కు ముందు అతనికి ప్రాక్టీస్‌లాంటిదని చెప్పాడు. సంజూ శాంసన్ ఐదో స్థానంలోనే ఆడుతాడని స్పష్టం చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా పాకిస్థాన్ ఓపెనర్ ఫర్హాన్, బౌలర్ హారీస్ రౌఫ్ వివాదాస్పద సంజ్ఞలు చేశారు. హాఫ్ సెంచరీ పూర్తి చేసిన వెంటనే ఫర్హాన్.. బ్యాట్‌తో తుపాకీ ఎక్కుపెడుతున్నట్లుగా సంబరాలు చేసుకోగా.. హారీస్ రౌఫ్ రఫెల్ జెట్ విమానాలను కూల్చామని సైగలు చేశాడు. పాక్ ఆటగాళ్ల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. పాక్ ఆటగాళ్ల కవ్వింపులకు అభిషేక్ శర్మ తన బ్యాట్‌తోనే బదులిచ్చాడు.



## ఇది క్యాచ్ కాదు, అద్భుతం!: ఫీల్డింగ్ చూసి కళ్లు తేలేసిన పాక్ క్రికెటర్!

ఆసియా కప్ 2025లో భాగంగా సూపర్-4 మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టుపై శ్రీలంక జట్టు 5 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. ఈ ఓటమితో శ్రీలంక ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. పాకిస్తాన్ జట్టుతో జరిగిన ఈ కీలక మ్యాచ్‌లో శ్రీలంక బ్యాటింగ్ పూర్తిగా విఫలమైంది. అయితే శ్రీలంక ఓడిపోయినా.. స్టార్ ఆటగాడు వనిందు హసరంగా పట్టిన క్యాచ్ మాత్రం సోషల్ మీడియాలో వైరలవుతోంది. పాకిస్తాన్ బ్యాటర్ ఫఖర్ జమాన్‌ను ఔట్ చేయడానికి వనిందు హసరంగా పట్టిన క్యాచ్ అద్భుతానికి తక్కువేం కాదు.శ్రీలంక ఇన్నింగ్స్‌లో ఆరో ఓవర్ వేయడానికి వచ్చిన మహీశ్ తీక్షణ.. ఫఖర్ జమాన్‌కు బంతి వేశాడు. ఫఖర్ జమాన్ మిడ్-ఆఫ్ దిశగా గట్టిగా షాట్ ఆడాడు. అయితే ఆ దిశలో ఫీల్డింగ్ చేస్తున్న వనిందు హసరంగా డైవ్ చేసి అద్భుతమైన క్యాచ్ పట్టి ఫఖర్ జమాన్‌ను పెవిలియన్‌కు పంపాడు. హసరంగా పట్టిన ఈ క్యాచ్ చూసి ఫఖర్ జమాన్ కళ్లు తేలేశాడు. ఫఖర్ జమాన్ క్యాచ్ పట్టిన అనంతరం హసరంగా సంబరాలు కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. క్యాచ్ పట్టిన తర్వాత హసరంగా పాక్ ఆటగాడు అబ్రార్ అహ్మద్ తరహాలో మెడను అటు ఇటు ఊపుతూ బ్యాటర్‌ను వెళ్లమని సైగ చేశాడు. గతంలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్‌ను బౌల్డ్ చేసినప్పుడు అబ్రార్ అహ్మద్ ఈ తరహా సంబరాలు చేసుకోవడం వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే.సూపర్-4 మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు శ్రీలంకపై కష్టపడి గెలిచింది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 133 పరుగులు మాత్రమే చేసింది. పాకిస్తాన్‌పై శ్రీలంక టాపార్డర్ బ్యాటింగ్ పూర్తిగా విఫలమైంది. అయితే 134 పరుగుల లక్ష్యం కూడా పాకిస్తాన్ కు అంత తేలికగా అనిపించలేదు. చివరకు పాకిస్తాన్ చాలా కష్టపడి 18 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసి మ్యాచ్ ను గెలుచుకుంది. ఈ మ్యాచ్ లో శ్రీలంక ఆటతీరు కన్నా పాక్ బ్యాటర్ల పేలవ ప్రదర్శన ఎక్కువగా చర్చనీయాంశమైంది.



## వైభవ్ సూర్యవంశీ భారీ సిక్సర్.. స్టేడియం బయట పడ్డ బంతి!



టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ ఆస్ట్రేలియా గడ్డపై దుమ్మురేపుతున్నాడు. యూత్ వన్డే సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. తొలి మ్యాచ్‌లో 22 బంతుల్లో 38 పరుగులు చేసిన సూర్యవంశీ.. రెండో వన్డేల్లో 68 బంతుల్లో 70 పరుగులు చేశాడు.బ్రిస్బేన్ వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో 6 సిక్స్‌లు బాదాడు. ఇందులో ఒక సిక్స్ అయితే స్టేడియం బయట పడింది. జాన్ జేమ్స్ వేసిన షార్ట్ బాల్‌ను బ్యాక్‌వార్డ్ స్క్వేర్ లెగ్ దిశగా స్టేడియం బయటకు పంపాడు. ప్రస్తుతం ఈ సిక్స్‌కు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.అతను ఇదే జోరు కొనసాగిస్తే అతి త్వరలోనే టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. తాజా ఇన్నింగ్స్‌తో వైభవ్ సూర్యవంశీ.. ఉన్ముక్త్ చంద్ రికార్డ్‌ను అధిగమించాడు. యూత్ వన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన క్రికెటర్‌గా నిలిచాడు. ఉన్ముక్త్ చంద్ 38 సిక్స్‌లు బాదగా.. సూర్యవంశీ 39 సిక్స్‌లతో అతన్ని అధిగమించాడు. ఇంగ్లండ్ పర్యటనలోనూ వైభవ్ సూర్యవంశీ సత్తా చాటాడు. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో 78 బంతుల్లో 143 పరుగులు చేశాడు. అతను ఆడే విధానం, సిక్స్‌లు కొట్టే తీరు యువరాజ్ సింగ్‌ను తలపిస్తుందని క్రికెట్ విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు.వైభవ్ సూర్యవంశీ(68 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 70) విధ్వంసకర హాఫ్ సెంచరీతో ఈ మ్యాచ్‌లో భారత్ అండర్ 19 జట్టు 300 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే(0) విఫలమైనా.. విహాన్ మల్హోత్ర(74 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 70), అభిజ్ఞాన్ కుందు(64 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71) రాణించారు. ఆస్ట్రేలియా అండర్ 19 బౌలర్లలో విల్ బైరమ్ మూడు వికెట్లు తీయగా.. యశ్ దేశ్‌ముఖ్ రెండు వికెట్లు పడగొట్టాడు. బార్టన్, స్పిల్లర్, జాన్ జేమ్స్, ఆర్యన్ శర్మ తలో వికెట్ తీసారు.

## మ్యాచ్‌ను ఆపే హక్కు పాక్‌కు లేదు.. పీసీబీపై చర్యలు తీసుకోవాలన్న సునీల్ గవాస్కర్..!



ఆసియాకప్‌లో భాగంగా భారత్-పాకిస్తాన్ మధ్య చెలరేగిన షేక్ హ్యాండ్ వివాదం ఇప్పట్లో సద్దుమణిగేలా లేదు. కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు పాకిస్తాన్‌తో జరిగిన రెండు మ్యాచుల్లోనూ కరచాలనం చేసేందుకు నిరాకరించింది. గ్రూప్ దశ మ్యాచ్ తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (ఖఅః) మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఐసీసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. అయితే, ఈ డిమాండ్‌ను ఐసీసీ తిరస్కరించింది. తాజాగా భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ ఈ విషయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పాక్‌పై విమర్శలు గుప్పించారు. పీసీబీ చేసిన ఫిర్యాదు అర్థం లేనిదని, ఎందుకంటే నిబంధనల్లో ఎక్కడా షేక్ హ్యాండ్ తప్పనిసరి అని పేర్కొనలేదు అని గుర్తు చేశారు.క్రీడల్లో జట్లు మ్యాచుల తర్వాత కరచాలనం చేయని సందర్భాలు ఉన్నాయన్నారు. నిజంగా పీసీబీ ఫిర్యాదు చేసి ఉంటే.. ఐసీసీ తిరస్కరించడం సరైందేనన్నారు. కరచాలనం వివాదంతో పాటు ప్రెస్‌మీట్‌కు హాజరయ్యేందుకు పాక్ నిరాకరించడంపై ప్రశ్నలు లేవనెత్తారు గవాస్కర్. పాకిస్తాన్ మ్యాచ్‌కు ముందు తప్పనిసరి ప్రెస్ కాన్ఫరెన్స్‌కు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. కెప్టెన్, ఆటగాళ్లు, కోచ్‌ను పంపాల్సిన అవసరం లేదని.. వారి సీనియర్ సపోర్ట్ స్టాఫ్‌లోని ఎవరైనా మీడియాతో మాట్లాడి ఉండవచ్చన్నారు. ఈ ఉల్లంఘనకు ఏదైనా చర్య తీసుకుంటారా? లేదా అనేది ఆసక్తికరంగా ఉంటుందని పేర్కొన్నారు.యూఏఈతో మ్యాచ్ ప్రారంభ మ్యాచ్ ఆలస్యంగా మొదలుకావడంపై గవాస్కర్ తీవ్రంగా స్పందించారు. ఒక గంట మ్యాచ్‌ను ఆలస్యంగా ప్రారంభించడం తప్పని పేర్కొన్నారు. మ్యాచ్ రిఫరీతో పీసీబీకి ఏవైనా ఫిర్యాదులు ఉంటే.. భారత్ చేతిలో ఓడిపోయిన తర్వాత ఆ సమస్యను లేవనెత్తడానికి వారికి రెండు పూర్తి రోజులు సమయం ఉంటుందని.. కానీ టాస్ వేసే ముందు వరకు మైదానంలోకి రాకుండా మొత్తం మ్యాచ్‌ను వారు తాకట్టు పెట్టారని స్పోర్ట్స్ కాలామ్‌లో విమర్శించారు. క్రికెట్ చట్టాల్లో ఎక్కడా మ్యాచ్ రిఫరీ క్షమాపణ చెప్పాలని పేర్కొనలేదని గవాస్కర్ గుర్తు చేశారు. మ్యాచ్ ప్రారంభం ఆలస్యం కావడానికి ఎలాంటి కారణం లేదని.. ఐసీసీ క్షమాపణ చెప్పలేదని స్పష్టంగా చెప్పిందన్నారు.

## అమెరికా క్రికెట్ సభ్యత్వంపై సస్పెన్షన్ విధించిన ఐసీసీ



న్యూఢిల్లీ: అంతర్జాతీయ క్రికెట్ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. అమెరికా క్రికెట్‌సభ్యత్వాన్ని సస్పెన్షన్‌లో పెట్టింది. తక్షణమే తన నిర్ణయాన్ని అమలులోకి తెచ్చింది. గత ఏడాది కాలం నుంచి స్టేక్‌హోల్డర్స్‌తో నిర్వహించిన సమీక్ష ఆధారంగా ఐసీసీ ఈ నిర్ణయం తీసుకున్నది. ఐసీసీ సభ్య దేశంగా యూఎస్‌ఏ క్రికెట్ వరుసగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు ఐసీసీ తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు ప్రవేశం కల్పించాలన్న ఉద్దేశంతో ఐసీసీ ఉన్నది. కానీ ఐసీసీ నియమావళిని అమెరికా క్రికెట్ సంఘం పదేపదే ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో యూఎస్ఏ క్రికెట్‌పై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఐసీసీ చెప్పింది. బోర్డు సభ్యుల మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. క్రికెట్ ఆట దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తప్పలేదని ఐసీసీ పేర్కొన్నది. అయితే ఐసీసీ ఈవెంట్లలో అమెరికా జాతీయ జట్లు పాల్గొనే హక్కు ఉన్నట్లు ఐసీసీ బోర్డు చెప్పింది.

## హారీస్ రౌఫ్ సంజ్ఞలకు అర్ష్‌దీప్ కౌంటర్..

దుబాయ్: పాకిస్థాన్ బౌలర్ హారీస్ రౌఫ్ అనుచిత రీతిలో సంకేతాలతో క్రికెట్ అభిమానులు రెచ్చగొట్టిన విషయం తెలిసిందే. ఆసియాకప్‌లో సూపర్ ఫోర్ మ్యాచ్‌లో అతను బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తూ తన చేతి వేళ్లతో 6-0 అని సంకేతం ఇచ్చాడు. ఆ తర్వాత విమానం కూలుతున్నట్లు సంజ్ఞ చేశాడు. బౌండరీ వద్ద ప్రేక్షకులు వేధిస్తున్న సమయంలో రౌఫ్ ఆ సంకేతాలు ఇచ్చాడు. అయితే ఇటీవల ఆపరేషన్ సింధూర్‌లో భారత్‌కు చెందిన యుద్ధ విమానాలు కూలయన్న ఉద్దేశంతో పాక్ బౌలర్ ఆ సంజ్ఞ చేశాడు.హారీస్ రౌఫ్ చేసిన సంకేతానికి ఇండియన్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ కౌంటర్ ఇచ్చాడు. ఆ కౌంటర్‌కు చెందిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతున్నది. రౌఫ్ చేసిన సంకేతాలకు దీటుగా అర్ష్‌దీప్ తన చేతులతో కొన్ని సంజ్ఞలు చేశాడు. ఆ సంకేతాలకు చెందిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. పాక్ బౌలర్ రౌఫ్‌కు వెటకారంగా అర్ష్‌దీప్ కౌంటర్ ఇచ్చాడని ఆన్‌లైన్ అభిమానులు ప్రశంసిస్తున్నారు.సూపర్ ఫోర్ మ్యాచ్‌లో రౌఫ్ బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అక్కడ ఉన్న అభిమానులు కోహ్లీ, కోహ్లీ అంటూ అరిచారు. టీ20 వరల్డ్‌కప్‌లో జరిగిన సంఘటనను ప్రేక్షకులు గుర్తు చేస్తూ కేకలు పెట్టారు. దాంతో సహనం కోల్పోయిన రౌఫ్.. సంకేతాలు చేశాడు.



# ఖర్జూరంతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు - వీరికి మాత్రం..!!



ఖర్జూరం. అందరూ ఎక్కువగా ఇష్టపడతారు. ఖర్జూరాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కొందరికి ఖర్జూరాలను నేరుగా తింటే సరిగ్గా జీర్ణం కావు. అలాంటి వారు ఖర్జూరాలను నానబెట్టి తింటే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఖర్జూరాలను నేరుగా తినడం కంటే నానబెట్టి తింటే ఎక్కువ లాభం ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరాలను 3 లేదా 4 తీసుకుని రాత్రి పూట నీటిలో నానబెట్టాలి. వాటిని మరుసటి రోజు ఉదయం పరగడుపునే తినాలి. ఇలా రోజూ తినడం వల్ల అనేక లాభాలు ఉంటాయి. ఖర్జూరాల్లో గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సూక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు అధికంగా ఉంటాయి. కనుక ఉదయం వీటిని తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. ఖర్జూరాలను తినడం వల్ల వాటిల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. నానబెట్టిన ఖర్జూరాలు ప్రీబయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. ఖర్జూరాలలో ఐరన్ అధిక మొత్తంలో ఉంటుంది. కనుక వీటిని రోజూ తింటే శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తహీనత సమస్య ఉన్నవారికి నానబెట్టిన ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి. ఖర్జూరాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. గుండె పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. ఖర్జూరాలను తినడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ంఅదే విధంగ ఖర్జూరా తీసుకోవటం వలన గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఖర్జూరాల్లో అధిక మొత్తంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఖర్జూరాల్లోని సహజసిద్ధమైన చక్కెరలు మెదడుకు కావల్సిన శక్తిని అందిస్తాయి. దీని వల్ల మెదడు చురుగ్గా ఉంటుంది. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది. ఖర్జూరాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా చూస్తాయి. దీని వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఖర్జూరాల్లో ఎముకల ఆరోగ్యానికి అవసరం అయిన క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కనుక ఖర్జూరాలను రోజూ తింటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. నానబెట్టిన ఖర్జూరాలను తింటే లివర్, కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. ఆయా అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా నానబెట్టిన ఖర్జూరాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# వీళ్లు జామ పండ్లు తింటే చాలా డేంజర్..



జామ పండ్లను పేద వాడి యాపిల్ అని వైద్యులు చెబుతారు. దానికి కారణం.. యాపిల్ లో ఉండే పోషకాలలో చాలా వరకు జామ పండులో కూడా ఉంటాయి. మన ఇళ్లలో జామకాయలు అధికంగా లభ్యమవుతాయి. ఇక జామ పండ్లలో విటమిన్ సీ శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఫైబర్?, పొటాషియం స్థాయులూ జామ పండ్లలో అధికంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గాలనుకునే వారికి జామ పండు సూపర్ ఛాయిస్ అని నిపుణులు చెబుతున్నారు. షుగర్?వ్యాధితో బాధపడేవారు తరచూ జామ పండు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉండేలా చూసుకోవచ్చని డాక్టర్లు వివరిస్తున్నారు. అంతేకాక జామకాయలో ఉండే కాపర్, ఇతర మినరల్స్?థైరాయిడ్?జీవక్రియలు క్రమబద్ధం చేయడానికి హార్మోన్ల ఉత్పత్తికి ఎంతగానో సహాయపడతాయని చెబుతున్నారు. అలాగే జామకాయలో ఉండే విటమిన్?ఏ కారణంగా కంటిచూపును మెరుగుపడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉండడానికి జామ ఎంతో ఉపయోగపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జామకాయలో ఉండే పీచు పదార్థం షుగర్ పేషంట్స్ కు ఎంతో మేలు చేస్తుంది. మెదడు పనితీరుని మెరుపరుస్తుంది. రక్తపోటుతో బాధపడేవారు జామకాయ తినడం వల్ల దాన్ని అదుపులో ఉండేలా చూసుకోవచ్చు.. అని వైద్యులు వివరిస్తున్నారు. అయితే జామకాయ నాలుగు రకాల వ్యక్తులకు సమస్యాత్మకంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. జీర్ణ సమస్యలు, ప్రకోప ప్రేగు సింగ్రోమ్ ఉన్న రోగులు ఈ పండును తీసుకోకూడదని వివరిస్తున్నారు.జామ పండు విత్తనాలు జీర్ణం కావడం కష్టం. ఇది కడుపు నొప్పి, తిమ్మిరి లేదా అజీర్ణానికి కారణమవుతుందని చెబుతున్నారు. అలాగే మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నవారు కూడా ఈ పండుకు దూరంగా ఉండాలట. అంతేకాక జలుబు, దీర్ఘకాలిక సైనస్ సమస్యలు ఉన్న వ్యక్తులు శీతాకాలంలో జామ పండును తినకూడదని వైద్యులు వివరిస్తున్నారు.

# కోడి గుడ్డు శాకాహారమా, మాంసాహారమా...?



కోడి గుడ్డు శాకాహారమా, మాంసాహారమా అనే చర్చ చాలా కాలంగా కొనసాగుతోంది. ఈ విషయంపై భిన్న వాదనలు ఉన్నాయి. శాకాహారమని చెప్పడానికి కారణాలు కోడి గుడ్డు శాకాహారమని చెప్పేవారు, గుడ్డులో ప్రాణం ఉండదు కాబట్టి దానిని మాంసాహారంగా పరిగణించకూడదని వాదిస్తారు. సాధారణంగా, మనం తినే కోడి గుడ్లు అన్నీ కోడిపుంజుతో సంపర్కం లేకుండా పెట్టినవి. కోడిపుంజుతో సంపర్కం జరగనందున, ఆ గుడ్లు సంతానోత్పత్తికి పనికిరావు. అందువల్ల, గుడ్డు లోపల పిండం పెరిగే అవకాశం ఉండదు. ఈ రకమైన గుడ్లను 'అన్‌ఫెర్టిలైజ్డ్ ఎగ్స్' అంటారు. వీటిని తినడం వల్ల ఏ జీవికీ హాని జరగదని చాలామంది నమ్ముతారు. మరిన్ని కనుగొనండి ట్రావెల్ సేవలు క్రికెట్ వార్తా సేవలు తెలుగు వార్తల సేవ టెక్నాలజీ వార్తలు వీడియో వార్తా సేవలు మాంసాహారమని చెప్పడానికి కారణాలు మరోవైపు, గుడ్డు మాంసాహారమని చెప్పేవారు కూడా ఉన్నారు. వారి వాదన ప్రకారం, గుడ్డు ఒక జీవి శరీరం నుండి వచ్చింది కాబట్టి, అది మాంసాహారమే అవుతుంది. గుడ్డులో ఉన్న ప్రొటీన్లు, ఇతర పోషకాలు జంతు సంబంధితమైనవి కాబట్టి, వాటిని మాంసాహారంగానే పరిగణించాలి. చాలామంది కఠినమైన శాకాహారులు (వీగన్స్) గుడ్లు, పాలు, తేనె వంటి జంతువుల నుండి వచ్చే పదార్థాలను కూడా తీసుకోరు.

# రోజూ 2 లవంగాలు భోజనం చేశాక.. మీ శరీరంలో అద్భుతాలు జరుగుతాయి..!



లవంగాన్ని అన్ని మసాలాల్లో రారాజుగా పిలుస్తారు. రోజూ కూరల్లో లవంగాన్ని వాడతారు. ఇక నాన్ వెజ్ లో అయితే లవంగం కచ్చితంగా ఉండాల్సిందే. లవంగంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. లవంగాలు దంత నొప్పి తగ్గించడంతో పాటు, జీర్ణక్రియను మెరుగుపరచడం, యాంటీ ఆక్సిడెంట్లు అందించడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయని వివరిస్తున్నారు. అలాగే లవంగాలు రోగనిరోధక శక్తిని పెంచుతుందని చెబుతున్నారు. లవంగాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. ఉదర సమస్యల నుంచి విముక్తి పొందేందుకు లవంగాలు మంచి రెమిడీగా ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. లవంగంలో ఉండే పోషకాలు జీర్ణక్రియను, పేగుల ఆరోగ్యాన్ని మెరుగువరుస్తాయని అలాగే జీర్ణ ఎంజైమ్ ల ఉత్పత్తిని పెంచుతాయని వైద్యులు వివరిస్తున్నారు. లవంగం రోజూ తీసుకోవడం ద్వారా గ్యాస్, అజీర్ణం వంటి వివిధ జీర్ణ సమస్యలను తగ్గించుకోవచ్చని నిపుణుల మాట. సాయంత్రం భోజనం చేశాక రోజూ రెండు లవంగాలు పంటి మధ్యలో పెట్టుకుని నమలడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇక లవంగాలలో ఉండే యూజినాల్ అనే పదార్థం.. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో, ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడంలో చాలా బాగా సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. లవంగాలను సరైన పద్ధతిలో తీసుకుంటే షుగర్ తప్పకుండా కంట్రోల్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు.

# కుక్కలను ముద్దు పెట్టుకుంటున్నారా..? అయితే జరిగేది ఇదే..!

మనిషికి జంతువులతో ఉన్న అనుబంధం ప్రత్యేకమైనది. ముఖ్యంగా పెంపుడు కుక్కలు (పెట్ డాగ్స్) మన కుటుంబంలో ఒక సభ్యుడిలా కలిసిపోతాయి. వాటిని ముద్దు పెట్టుకోవడం, కౌగిలించుకోవడం చాలామందికి అలవాటు. కానీ ఈ అనుబంధంలో ఒక ప్రమాదం దాగి ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. పెంపుడు జంతువులను ముద్దు పెట్టుకోవడం వల్ల మనుషులకు వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. జూనోటిక్ ట్రాన్స్‌మిషన్: నెదర్లాండ్స్‌కు చెందిన పరిశోధకుల అధ్యయనం ప్రకారం, సుమారు 50% మంది పెంపుడు జంతువుల యజమానులు వాటిని ముద్దు పెట్టుకోవడం వల్ల సాల్మొనెల్లా బ్యాక్టీరియా వంటి హానికరమైన సూక్ష్మక్రిములకు గురవుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కుక్కలు, పిల్లులు మరియు ఇతర పెంపుడు జంతువుల నోటిలోని లాలాజలంలో హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు మరియు పరాన్నజీవులు ఉంటాయి. ఈ విధంగా జంతువుల నుంచి మనుషులకు వ్యాధులు సంక్రమించడాన్ని జూనోటిక్ ట్రాన్స్‌మిషన్ అంటారు. చాలామంది పెంపుడు జంతువుల నోరు పరిశుభ్రంగా ఉంటుందని భావిస్తారు, కానీ అది నిజం కాదు. వాటి నోటిలో సాల్మొనెల్లా, పాస్చ్యూరెల్లా, బార్టోనెల్లా వంటి బ్యాక్టీరియాలు ఉండవచ్చు. ఇవి మనుషులలో జీర్ణ సంబంధిత సమస్యలు, ఇన్ఫెక్షన్లు మరియు ఇతర తీవ్రమైన అనారోగ్యాలను కలిగించవచ్చు.ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, చిన్న పిల్లలు, వృద్ధులు, మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఈ ప్రమాదానికి ఎక్కువగా గురవుతారు. నిపుణుల సలహా పెంపుడు జంతువులతో ప్రేమ, అనుబంధం మంచిదే అయినప్పటికీ, వాటితో మరీ సన్నిహితంగా ఉండటం, ముఖ్యంగా ముద్దు పెట్టుకోవడం వంటి అలవాట్లు మానుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వాటితో ఆడుకున్న తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవడం, వాటిని క్రమం తప్పకుండా పశువైద్యుడి వద్ద పరీక్షించించడం వంటి జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ప్రేమ, ఆరోగ్యం రెండూ ముఖ్యమే కాబట్టి, తగిన జాగ్రత్తలు పాటించడం ఉత్తమం.



# ఈ అనారోగ్య లక్షణాలు ఉన్న వాళ్లు కూడా నెయ్యి తింటున్నారా- డేంజర్ లో పడ్డట్టే



వేడి వేడి అన్నంలో నెయ్యి వేసుకుని తింటే ఆ రుచే వేరు. దానికి తోడు ఆవకాయ పచ్చడి ఉంటే టేస్టు వేరే లెవెల్ కు వెళ్తుందనడంలో సందేహాలు అక్కర్లేదు. నెయ్యి లేనిదే ముద్ద దిగని వాళ్లూ చాలామందే. ఇక్కడ ఓ చిన్న లిటిగేషన్ ఉంది. అందరూ నెయ్యి తినకూడదు. నెయ్యి వల్ల కొందరికి సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. కొన్ని రకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవాళ్లు నెయ్యికి దూరంగా ఉండటమే మంచిది. నెయ్యిలో విటమిన్లు, ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలం. దీనివల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయనేది తెలిసిన విషయమే అయినప్పటికీ- అందరూ నెయ్యి తినకూడదు. నెయ్యి వల్ల కొన్ని రకాల దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. నెయ్యిని ఎవరు, ఎప్పుడు తినకూడదు? నెయ్యి అందరికీ మంచిదేనా, లేదా ఎవరు దీనిని తినడం మానేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. మరిన్ని కనుగొనండి ఆటోమొబైల్స్ ఉత్పత్తులు రాజకీయ విశ్లేషణ క్రికెట్ వార్తా సేవలు వీడియో వార్తా సేవలు సినిమా వార్తల సేవ ఒశ్రీబనీ ఖీవజీట "గర్భిణులకు ట్రంప్ షాక్: పారాసెటమాల్‌తో ఆటిజం ముప్పు?" నెయ్యి పాల ద్వార తయారవుతుంది. కాబట్టి- మిల్క్ అలర్జీ ఉన్నవారు దీనిని తీసుకోకూడదు లేదా మితంగా మాత్రమే తీసుకోవాలి. అలర్జీ ఉన్న వాళ్లు నెయ్యి తీసుకోవడం వల్ల దద్దుర్లు, దద్దుర్లు, వాంతులు లేదా అతిసారం వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. లాక్టోస్ ఇరిటేషన్ ఉన్నవాళ్లు కూడా నెయ్యిని తినకూడదని డాక్టర్లు చెబుతుంటారు. నెయ్యిలో ఆక్సీకరణ చెందిన కొలెస్ట్రాల్ అధికంగా ఉంటుంది. దీని వల్ల గుండె జబ్బులతో సహా అనేక వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. కొవ్వు ఆమ్లాలు ఉండటం వల్ల గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. కాలేయ సమస్యలు ఉన్నవారు నెయ్యికి దూరంగా ఉండాలి. అధిక నెయ్యి తీసుకోవడం వల్ల అది కాలేయంపై దుష్ప్రభావాన్ని చూపుతుంది. వాపుతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ ఉన్న వ్యక్తులు నెయ్యిని చాలా తక్కువ మోతాదులో తీసుకోవాలి. ఎక్కువ మోతాదులో తీసుకుంటే వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జ్వరం లేదా శరీరంలో వాపు ఉన్నప్పుడు నెయ్యి తినకపోవడం మంచిది. ఇలాంటి సమయాల్లో నెయ్యిని జీర్ణం చేసుకోవడం కష్టంగా మారవచ్చు. తద్వారా ఆరోగ్య సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉంది. నిద్రలేమి లేదా మానసిక ఒత్తిడి సమస్యలు ఉన్నవారు నెయ్యిని మానుకోవాలి. నెయ్యి తీసుకోవడం వల్ల ఈ సమస్యలు మరింత తీవ్రతరం కావచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. జనీబీ ఓజీఎ ఒశ్రీబనీ ఒతినెవ "మటన్ పాయ సూప్.. తాగితే మామూలు శక్తి కాదు!" జీర్ణశక్తి బలహీనంగా ఉన్నవారికి, గ్యాస్, అజీర్ణం, ఎసిడిటీ లేదా మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నప్పుడు నెయ్యి తినడం వల్ల ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు పెరగడం అనే సమస్యతో బాధపడేవారు నెయ్యిని తక్కువ మొత్తంలో తీసుకోవాలి. నెయ్యిలో కొవ్వు అధికంగా ఉంటుంది కాబట్టి, బరువు నియంత్రణలో ఉన్నవారు జాగ్రత్త వహించాలి.




# బేబీబంప్‌తో కత్రినా కైఫ్



బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కై-ఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తల్లిదండ్రులు కాబోతున్నట్లు- తెలుపుతూ ఫొటోను పంచుకున్నారు. వారి జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకు తున్నట్లు- సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కొత్త అధ్యాయం ప్రారంభం కానుందంటూ కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దీంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొన్నేళ్ల ప్రేమ ప్రయాణం అనంతరం కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ 2021లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్లు- ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఆమె వదులుగా ఉండే దుస్తులు ధరించిన ప్రతిసారీ సోషల్ మీడియాలో ఈ వార్తపై ప్రచారం జరిగేది. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అంటూ ఈ జంట పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఇప్పుడు వారు అధికారికంగా ఈ శుభవార్త పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు.కత్రినా 'మల్లీశ్వరి'గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చారు. ఆ తర్వాత బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన 'అల్లరి పిడుగు'లోనూ సందడి చేసిన విషయం తెలిసిందే. చివరిగా విజయ్ సేతుపతితో కలిసి 'మెర్రీ క్రిస్మస్'తో మెప్పించారు. దీని తర్వాత ఆమె మరో ప్రాజెక్ట్‌ను అంగీకరించలేదు.




# పవన్, చిరు కాంబోలో మూవీ

## రామ్‌గోపాల్ వర్మ ఆసక్తికర పోస్ట్



దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన తాజా పోస్ట్‌తో మెగా అభిమానులను ఆకర్షించారు. చిరంజీవి నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై సెప్టెంబర్ 22కు 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్ట్‌ను రీషేర్ చేసిన రామ్‌గోపాల్ వర్మ.. చిరు, పవన్ కలిసి సినిమా తీయాలని కోరారు.మీరిద్దరూ కలిసి ఒక సినిమా చేస్తే అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులందరికీ మెగా పవర్ జోష్ నింపినట్లు అవుతుంది. ఆ చిత్రం ఈ శతాబ్దంలోనే మెగా పవర్ సినిమా అవుతుందని రామ్‌గోపాల్ వర్మ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఒకవేళ ఇదే జరిగితే ఈ సినిమాకు ఎవరు దర్శకత్వం వహిస్తే బాగుంటుందని నెటిజన్లు వారి అభిప్రాయాలను కామెంట్స్ చేస్తున్నారు. ఇక చిరు నటించిన తొలి సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అన్నయ్యపై పవన్ కల్యాణ్ అభిమానం చాటారు. నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. చిరంజీవి పుట్టకతోనే యోధుడని పేర్కొన్నారు. ఆయనకు రి-టైర్మెంట్ ఉండదని ప్రశంసలు కురిపించారు. పవన్ పోస్ట్‌కు స్పందించిన చిరు.. ఆ మాటలు తనను పాత రోజులకు తీసుకెళ్లాయని తెలిపారు.

# మోడీ స్ఫూర్తిదాయక నేత: జాన్వీకపూర్



భారత ప్రధాని మోదీ నిర్ణయాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అన్నారు. ముంబయిలో జరిగిన 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' ప్రీమియర్‌లో పాల్గొన్న జాన్వీకపూర్.. మోదీపై అభిమానాన్ని చాటుకున్నారు. ఆ ఈవెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ కార్యక్రమానికి హాజరుకావడం నాకు చాలా ఆనందంగా ఉంది. దేశంలోని వారందరికీ మోదీ కథ గురించి తెలుసు. కానీ, ఒక నటిగా ఈ ఈవెంట్‌కు రావడం, ఆయన కథ వినడం నాకు చాలా సంతోషంగా ఉంది. మోదీ జీవితం, ఆయన దేశం కోసం తీసుకొనే నిర్ణయాలు అన్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన చేసే ప్రతి పని అందరికీ స్ఫూర్తినిస్తుంది' అని జాన్వీకపూర్ అన్నారు. 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' విషయానికొస్తే.. ప్రముఖ రచయిత మనోజ్ ముంతాషిర్ ఈ కాన్సర్ట్‌ను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బాల్యం నుంచి జాతీయనాయకుడిగా ఎదిగిన తీరును పాట రూపంలో అందించారు. ముంబయిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ కాన్సర్ట్‌ను నిర్వహించారు.




# మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

## 47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిరు ఎమోషన్



తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపుడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**